17వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా

శుక్రవారం | 29 డిసెంబరు 2023 | పేజీలు 13



- ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆపన్న హస్తం
- నిరసనలకు అంగన్వాడి కార్మికులకు రూ. లక్ష విరాళం
- మున్సిపల్ కార్మికులకు రూ.50 వేలు విరాళం
- పూర్తిస్థాయిలో జనంలోకి ఆనందంలో అన్ని వర్గాలు

పది రూపాయిలు సహాయం చేయాలన్నా 100 రకాలుగా ఆలోచించే ఈ కాలంలో ఆపదలో ఉన్న వారిని గుర్తించి ఆపన్న హస్తం అందిస్తు అందరివాడిగా మనసున్న మారాజుగా బడుగు బలహీన వర్గాల ప్రియమైన నేతగా గోనుగుంట్ల సూర్యనారాయణ కొనియాడబడుతున్నాడు.

# మనసున్న మారాజు ఈ సూరన్న

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్:

ఆదుకోవడమే కాదు మరోవైపు సమస్యలను గుర్తి స్తూ అది కూడా పూర్తిస్థాయిలో జనంలోకి రావడం పై అన్ని వర్గాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి.

గురువారం కూడా..ధర్మవరం పట్టణంలో పలు సమస్యలతో బాధపడుతున్న కుటుంబాలను, పరామర్శించి వారి ఇళ్ల దగ్గరకు వెళ్లి వారికి కొండంత భరోసా ఇవ్వడమే కాకుండా ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు ధర్మవరం మాజీ ఎమ్మెల్యే "గోనుగుంట్ల సూర్యనారాయణ.



### ఆర్థిక సహాయం ఇలా..

ఇంటి పెద్ద మరణించిన కుటుంబానికి అభయం ధర్మవరం పట్టణం 31 వార్డ్ సత్యసాయినగర్ కి చెందిన నాగవేణి భర్త మరణించడంతో వారి కుటుంబ పోషణకోస రూ,10,000 ఆర్థిక సహాయంగా అందించారు. పక్షపాతంతో బాధపడుతున్న రాప్పాటి రాముడికి ధర్మవరం పట్టణం సిద్దయ్య గుట్టకు చెందిన రాప్తాటి రాముడు పక్షవాతంతో బాధపడుతుం డగా వారిని పరామర్సించి వైద్యఖర్చులకు రూ,10,000 ఆర్థిక సహాయం గా అందించారు. ఎల్లప్ప కుటుంబానికి అండగా ..కురుబ వీధికి చెందిన ఎల్లప్ప మరనించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి రూ,10,000 ఆర్థికసహాయం అందించారు, అనారోగ్యంతో బాధపడుతూ నల్లమ్మకులోని కోట కి చెందిన నల్లమ్మ అనారోగ్యంతో బాధపడుతుంటే ఆమెను పరామర్శించి వైద్య ఖర్చులకు రూ. 10,000 ఆర్థికసహాయం అందించారు. సాయికి అండగా ఆర్థిక సహాయం బోయవీదికి చెందిన సాయి ప్రమాదం లో కాలు పూర్తిగా

మిగతా 04 ››



నాలుగున్నరేళ్లలో

# తోపుదుర్తి కుటుంబం మాత్రమే అభివృద్ధి

- సొంత పార్టీ నాయకులను కూడా ఎమ్మెల్యే సోదరులు ఇబ్బంది పెడుతున్నారు
- అందుకే అంతా తెలుగుదేశం వైపు చూస్తున్నారు
- టిడిపిలోకి వస్తున్న వారిని ఎమ్మెల్యే సోదరులు అడ్డుకుంటున్నారు
- మరో నాలుగు నెలల్లో రాప్తాడులో టిడిపి జెండా ఎగురుతుంది
- మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు
- చెన్నేకొత్తపల్లి మండలంలో టీడీపీలోకి చేరికలు

రాప్తాడు, మేజర్ న్యూస్:

గత నాలుగున్నరేళ్ల వైసిపి పాలనలో రాప్తాడు నియోజకవర్గంలో ఎక్కడా అభివృద్ధి కనిపించలేదని.. ఎవరైనా అభివృద్ధి చెందారంటే అది తోపుదుర్తి కుటుంబం మాత్రమేనని మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శించారు.

మిగతా 4లో

నాడు నేడు పనుల్లో అంతా గోల్‌మాల్ | సాయంత్రం దాటితే పరుల చేతుల్లోకి ఎంఆర్సీ సెంటర్ | నిబంధనలు భేఖాతర్ చేసి, ప్రైవేట్ విద్యకు అండగా.. | నిద్రమత్తులో జిల్లా ఉన్నతాధికారులు




పని దొంగలకు వత్తాసు పలుకుతున్న ఓ విద్యాధికారి

## కూడేరు విద్యా వ్యవస్థలో

# ఆగని అవినీతి అక్రమాలు !!

ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలంలో అవినీతి ఏ రోజుకు ఆ రోజు పెరిగిపోతోంది. ప్రభుత్వ భూములు, ప్రభుత్వ ఉద్యోగులే కబ్జా చేస్తున్నా వారి పరం చేసుకుంటున్నా, బాగా బలిసిన వారు కార్యాలయం పక్కనే ఎకరాలకు ఎకరాలు కబ్జా చేసుకుంటున్నా, అవినీతి అక్రమార్కులకు వంతపాడుతూ మండల రెవెన్యూ అధికారులు అసైన్మెంట్ కమిటీలో అనర్హులకు పెద్దపీట వేస్తున్న జిల్లా ఉన్నతాధికారులు నేటికీ నిద్రమత్తు వీడకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది.

కూడేరు రూరల్, మేజర్ న్యూస్ :

ఈ రెవెన్యూ వ్యవస్థకు తోడు విద్యా వ్యవస్థ కూడా అదే దారిలో అడ్డదారులు తొక్కుతూ ఉండడం చూస్తే పై స్థాయి వరకు వాటాలు ఉన్నాయా ఈ అవినీతిలో అన్న అనుమానాలు కలుగుతున్నాయి.

### కూడేరు విద్యాశాఖలో కూడా..

కూడేరు మండలంలో విద్యా వ్యవస్థ పూర్తిగా అడ్డదారి పడుతోందని అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు.. మండల పరిధిలో విద్యశాఖ నిబంధనలను ఉల్లంఘిస్తూ పలు ప్రైవేట్ పాఠశాలలు నడుస్తున్నప్పటికీ అక్కడి ఓ విద్యా అధికారి వాటికి అండగా మద్దతుగా నిలుస్తూ చేతివాటం ప్రదర్శిస్తున్నాడని తెలిసింది. మండలంలో విద్యావ్యవస్థ నిబంధనలకు విరుద్ధంగా ఓ నాలుగు ప్రైవేట్ విద్యాసంస్థలు నడుస్తున్నాయని, విద్యార్థిని విద్యార్థులకు కనీసం మౌలిక వసతులను ఈ విద్యాసంస్థలు కల్పించినప్పటికీ ఫీజులు మాత్రం భారీగా వసూలు చేస్తున్నారని తెలిసింది.

మిగతా 02 ››

# క్రికెట్ ఆడి ఉత్తేజాన్ని నింపిన ఎస్పీ

## ఆల్ రౌండ్ ప్రతిభతో జిల్లా ఏ.ఆర్ జట్టును గెలిపించిన జిల్లా ఎస్పీ

అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :



జిల్లా పోలీస్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్ లో భాగంగా జిల్లా ఏ.ఆర్ జట్టు, తాడిపత్రి సబ్ డివిజన్ జట్టు ల మధ్య బుధవారం ఫైనల్ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన ఈ మ్యాచ్ లో జిల్లా ఏ.ఆర్ జట్టు తరుపున జిల్లా ఎస్పీ ఆడారు. ఆల్ రౌండర్ ప్రదర్శన కనపరి చిన ఎస్పీ.. బ్యాటింగ్ లో వ్యక్తిగత స్కోర్ 24 పరుగులు, బౌలింగులో 3 వికెట్లు తీసి సత్తా చాటారు. కీలక 19 ఓవర్ లో బౌలింగులో ఉత్తమ ప్రతిభ... రెండు రన్నులిచ్చి 3 వికెట్లు ఎస్పీ తీశారు. జిల్లా ఎస్పీకి తోడుగా బ్యాటింగ్ చేసిన అదనపు ఎస్పీ ఆర్ విజయ భాస్కర్ రెడ్డి. 20 ఓవర్ల మ్యాచ్ లో బ్యాటింగ్, ఫీల్డింగ్, బౌలింగ్ లలో జిల్లా ఎస్పీ ఆకట్టుకున్నారు.

తొలి బ్యాటింగ్ కు దిగిన జిల్లా ఏ.ఆర్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 177 పరుగులు చేసింది. రెండవ బ్యాటింగ్ కు దిగిన తాడిపత్రి సబ్ డివిజన్ జట్టు 157 పరుగులకే ఆలౌట్ అయ్యింది.

మిగతా 04 ››

## పాడి పరిశ్రమ, పశు వైద్యానికి జగన్ ప్రభుత్వం పెద్దపీట



మిగతా 4లో

## జిల్లాలో సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేయాలి

జిల్లా ఇంచార్జి కలెక్టర్ కేతన్ గార్గ్

04

# రన్నింగ్ బొలెరోలో పేకాట ఆడుతున్న 16 మంది పేకాటరాయుళ్ల గుట్టురట్టు

### జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాలతో

### 16 మందిని అరెస్టు చేసిన కూడేరు పోలీసులు

**బొలేరో వాహనం, రూ.1,44,680/- నగదు, 16 సెల్ ఫోన్లు స్వాధీనం**

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్,**



ఎవరికీ అనుమానం కల్గకుండా బొలోరా వాహనానికి చుట్టూ పట్ట (టార్పాలిన్)కట్టి రన్నింగ్ వాహనం లోపల పేకాట ఆడుతున్న 16 మంది పేకాటరాయుళ్ల గుట్టు అనంతపురం జిల్లా పోలీసులు రట్టు చేశారు. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు కూడేరు ఎస్సై సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు గురువారం జల్లిపల్లి టోల్ గేట్ వద్ద బొలోరో వాహనం సహా 16 మంది పేకాటరాయుళ్లను పట్టుకున్నారు. వీరిని అరెస్టు చేసి బొలేరో వాహనం, రూ. 1,44,680/- నగదు,16 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. బుక్కరాయసముద్రం మండలం బొమ్మలాటపల్లికి చెందిన రమణ ఇందులో కీలకమైన వాడు. ఇతను తన సొంత బొలోరా వాహనానికి టార్పాలిన్ చుట్టూ కట్టి మొబైల్ గ్యాంబ్లింగ్ కు ఉపయోగిస్తున్నాడు. బొలోరా రన్నింగ్ లో ఉంటూనే పేకాట ఆడిస్తున్నట్లు కచ్చితమైన సమాచారం రావడంతో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాలతో ఎస్సై సత్యనారాయణ, సిబ్బంది బృందంగా వెళ్లి వీరిని పట్టుకున్నారు. రన్నింగ్ వాహనంలో పేకాట ఆడుతున్న వీరిని చాకచక్యంగా అరెస్టు చేసిన కూడేరు ఎస్సై మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## షోకాజ్ నోటీసులు దహనం చేసిన సమగ్ర శిక్ష ఉద్యోగులు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె సందర్భంగా తొమ్మిదవ రోజున జిల్లా జె ఏ సీ చైర్మన్ ఆధ్వర్యంలో కేజీబీవీలకు ఇచ్చిన నోటీసులను కలెక్టరేట్ వద్ద గురువారం నోటీసులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. తొమ్మిదవ రోజు న జిల్లా వ్యాప్తంగా కేజి భీవీ ఉద్యోగులు, ఎం అర్పి సిబ్బంది ఎంఈఓ కార్యాలయాలు మూసివేసి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సమ్మెకు మాజీమంత్రి టిడిపి జిల్లా అధ్యక్షుడు మద్దతు తెలియజేస్తూ కాంట్రాక్ట్ ఉద్యోగులను చులకనగా చూడడం సరైన పద్ధతి కాదు అని తెలియజేశారు. అధ్యక్షురాలు సావిత్రి సమ్మెకు మద్దతు తెలియచేసారు. సమగ్ర శిక్ష ఉద్యోలు డేటా ఏంటి ఆపరేటర్లు ,ఎంఐ కోఆర్డినేటర్లు, మండల అకౌంటెంట్లు, సిఆర్పిలు, మెసెంజర్లు ,పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు ఐ ఈ అర్ టి లు, సైట్ ఇంజనీర్లు, డి పి వో సిబ్బంది కె జి బి వి వి ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యమములో సి అర్ పి నాయకులు శంకర్ బ్రమ్మ , డేటా ఎంట్రీ ఆపరేటర్ ఆపరేటర్లు ఓబులేసు, దాదా ,మండల్ లెవెల్ అకౌంటెంట్లు శేసు,ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ లు సునీత, భాస్కర, మెసెఎంజర్ రాజశేఖర్ , డి పి వో సిబ్బంది మన్సూర్ నాగ లక్ష్మీ ,లక్ష్మి నరసమ్మ, ,సైట్ ఇంజినీర్స్ , నరేంద్ర పెద్ద వెంకటేశు వశీమక్రం గంగాధ సాయి , కె జి బి వి సిబ్బంది అరుణ, నాగజ్యోతి మహాలక్ష్మి, నాగ రత్న,, తదితరులు పాల్గొన్నారు.

## కూడేరు విద్యావ్యవస్థలో ఆగని అవినీతి అక్రమాలు!!

**మొదటి పేజీ తరువాయి**

కొన్ని పాఠశాలలు అయితే ఏకంగా కమర్షియల్ భవనాలలో విద్యను కొనసాగిస్తున్నాయని తెలిసింది. వాటిలో ముఖ్యంగా మండలంలో వినిపిస్తున్న ఆ పాఠశాలల పేర్లు వివేకానంద, సంగమేశ్వర, శ్రీవాణి లతోపాటు మరో రెండు విద్యాసంస్థలు ఉన్నాయని తెలిసింది. ఇదే కాక ఓ మండల విద్యాధికారి తన సామాజిక వర్గానికి చెందిన కొందరు ఉపాధ్యాయులను తన చుట్టూ తిప్పుకుంటూ ఎలాంటి విధులకు పోకుండా చేస్తున్నారని తెలిసింది. ఇదే కాక ఇటీవల కొందరు ఉపాధ్యాయులు మెడికల్ లీవ్‌లకు సంబంధించి, కొందరు ఉపాధ్యాయులు మెడికల్ లీవ్ పెట్టకపోయినా పెట్టినట్లు, కొందరిని మెడికల్ లీవ్ పెట్టినా పెట్టనట్లుగా, కొందరు ఉపాధ్యాయులు సక్రమంగా డ్యూటీకి రాకుండా అటెండెన్స్ వేసి ఆ విద్యాధికారితో పాఠశాలల విజిట్ అంటూ డిన్నర్‌లలో పాల్గొంటున్నారని సమాచారం. సాయంత్రం 6 దాటితే ఎమ్మార్సీలో అపరిచితుల ఆగడాలు మండల పరిధిలోని ఎమ్మార్సీ సెంటర్లో సాయంత్రం ఆరు అయిందంటే కొందరు అపరిచితులు ఆట పాటలు మరి ఇతర కార్యక్రమాలు చేస్తూ విద్యా వ్యవస్థను అక్కడ గబ్బు పట్టిస్తున్నారని తెలిసింది. ముఖ్యంగా అక్కడ సీసీ కెమెరాలు లేని కారణంగా వీరి ఆగడాలకు హద్దు పద్దు లేకుండా పోతుందని సమాచారం. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు కూడేరు మండలంలోని విద్యా వ్యవస్థ పై దృష్టి పెట్టి గాడి తప్పుతున్న విద్యా వ్యవస్థను గాడిలో పెట్టాలని పలువురు కోరుకుంటున్నారు. కూడేరు మండలంలో జరుగుతున్న నాడు - నేడు పనుల్లో గోల్ మాల్‌ను మరో కథనంలో పక్కా ఆధారాలతో మేజర్ న్యూస్ వివరిస్తుందని తెలియజేస్తున్నాం.

# వైభవంగా గ్రాండ్ పేరెంట్స్ దినోత్సవం

### అస్తిత్వానికి కారణం అవ్వాతాతలే - గాయకుడు లెనిన్

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మన అస్తిత్వానికి కారణం అవ్వాతాతలేనని ఎస్ కె చారిటబుల్ వ్యవస్థపకులు గాయకుడు లెనిన్ బాబు పేర్కొన్నారు. కుందుర్పి మండలంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎస్కే చర్యబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 21 గ్రామాల్లో విలువల బడును నిర్వహిస్తుంది. ఆ బడుల్లో మూడు రోజుల నుండి గ్రాండ్ పేరెంట్స్ డే కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహిస్తున్నారు. ఇనుముల గదిలో జరిగిన గ్రాండ్ పేరెంట్స్ కి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన లెనిన్ బాబు మాట్లాడుతూ మన అమ్మానాన్నలకు జన్మనిచ్చి చిన్నప్పటి నుండి మనకు ఎంతో ప్రేమను పంచి, మన కుటుంబ మనుగడ కోసం ఎన్నో త్యాగాలను చేసి, మనం ఉన్నతంగా ఎదగడానికి కారణమైన వెలకట్టలేని సంపద అవ్వ, తాతలను వారిని వృద్ధాశ్రమాల పాలు చేయకుండా మనం ఆదరించాలన్నారు. వారు మనకుపంచిన ప్రేమలో కొంతైనా వారికి పంచి వారికి సాంత్వన చేకూర్చాలని అన్నారు. అవ్వ తాతలకు కృతజ్ఞతలు తెలియజేయడానికి గురువారం కరిగానపల్లి, ఎనుములదొడ్డి, కుందుర్పి, బెస్తరపల్లి, బండమీదపల్లి, మలయనూరు, తెనగల్లు గ్రామాలవిలువల బడులలో అవ్వా తాతల దినోత్సవం ఘనంగా నిర్వహించామ్మన్నారు.



అనంతరం విలువలబడి విద్యార్థులతో అవ్వ, తాతల కాళ్లకు పాద పూజను చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామపెద్దలు మాట్లాడుతూ ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ విలువల బడుల ద్వారా విద్యార్థులకు చదువుతోపాటు అత్యున్నత విలువలను అందించి గొప్పగా తీర్చిదిద్దుతున్నారని, పర్యావరణ పరిరక్షణ కోసం వేలాది మొక్కలను నాటుతూ పర్యావరణ స్ఫూర్తిని నింపుతున్నారన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల అవ్వాతాతలు విలువల బడికి వచ్చిన తర్వాత తమ పిల్లల్లో మంచి మార్పు కనిపిస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ బాధ్యులు టి. రాజు, కోఆర్డినేటర్లు బొమ్మలింగ, శ్రీకాంత్, రఘువీరా, లక్ష్మణమూర్తి ఆయా గ్రామాల విలువలబడి ఉపాధ్యాయులు నాగరాజు, హనుమంతరాయుడు, బి.కే.బాబు, అనిత, మల్లికార్జున, దిలీప్, సౌమ్య, శ్రీలతతో పాటు విద్యార్థినీ విద్యార్థులు, ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ నూతన కమిటీ సభ్యుల నియామకం

### ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**

అనంతపురం జిల్లా ఎస్.సి,ఎస్.టి అట్రాసిటీ కేసులకు సంబంధించి చర్చించేందుకు నూతన విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టర్ గురువారం ఉత్తర్వులు జారీ చేసినట్లు సాంఘిక సంక్షేమ శాఖ జేడి మధుసూదన్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కమిటీ రెండు సంవత్సరాలు కాల పరిమితి ఉంటుందని తెలిపారు. కమిటీ సభ్యులుగా బి.సి.ఆర్. దాస్, ఎన్. యల్లన్న, వరలక్ష్మి, రామన్న, సాకే చిరంజీవి, కె. శివకుమార్ ఇమామ్ వలిని నియమించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ చైర్మన్ గాఉండే ఈ కమిటీ లో ఎంపీలు, ఎమ్మెల్సీలు, జిల్లా ఎమ్మెల్యేలు, సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్, సూపరిన్ టెండెంట్ ఆఫ్ ఇంజనీర్ పంచాయతీరాజ్ భాగ్యరాజ్, జిల్లా ఒకేషనల్ ఎద్యుకేషనల్ ఆఫీసర్ వెంకటరమణ నాయక్,, జిల్లా ఉపాధి అధికారి కల్పన, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సభ్యులుగా ఉంటారని ఆయన తెలిపారు.

## మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

### 185 మంది విద్యార్థులు వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపిక

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని శ్రీ సాయి మాస్టర్ మైండ్స్ డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని ఆ కళాశాల కరస్పాండెంట్ డా. పి బసవయ్య, ప్రిన్సిపల్ ఎం రమేష్ తెలిపారు.



మా కళాశాల, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో జరిగిన మేళాలలో హెటిరో ల్యాబ్స్, పేటీఎం, నవ భరత్ ఫెర్టిలైజర్స్, మ్యాన్ పవర్ గ్రూప్ సర్వీసెస్, కాలిబేహర్, క్రియేటివిటీ ఇంజనీర్ ప్రైవేట్ లిమిటెడ్, రిలయన్స్ లైఫ్ నిప్పాన్ ఇన్సూరెన్స్, అపోలో ఫార్మసీ లిమిటెడ్ తదితర కంపెనీల ప్రతినిధుల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇంటర్వ్యూలు జరిగాయని తెలిపారు. మొత్తం 379 మంది విద్యార్థులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా 185 మంది విద్యార్థులు వివిధ కంపెనీలలో మంచి ప్యాకేజీ తో ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని వారు తెలిపారు. మా కళాశాల విద్యార్థులకు డిగ్రీ విద్యతో పాటు ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకునేలా విద్యార్థులకు ప్రతిరోజు పోటి పరీక్షలకు శిక్షణ తరగతులు అందిస్తామని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఉద్యోగ నియామక పత్రాలను కంపెనీ ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ జిల్లా అధికారి ఆనంద్ రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## యాడికికి కాలేజీ తేలేక పోయావు...

### - నాలుగు నెలల తర్వాత ఫ్యాక్షన్‌కు తెరలేపుతావా? - టిడిపి నాయకులు

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాలుగున్నర సంవత్సరం నుంచి అధికా రంలో ఉందని అప్పటినుంచి కాలేజే చేయలేకపోయినావ్ ఇప్పుడు నువ్వు మాట్లాడుతున్నావా అంటూ టిడిపి నాయకులు ఆరోపణలు చేశారు. గురువారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఇందుకు టిడిపి మండల కన్వీనర్ రుద్రమ నాయుడు మాట్లాడుతూ అధికారంలోకి వస్తానే కాలేజీని తెప్పిస్తామన్నారు అది లేదు నాలుగు నెలల తర్వాత ఫ్యాక్షన్ మొదలు పెడతారు ఇది ఎక్కడ న్యాయం అంగన్వాడి కార్యకర్తలు గత 15 రోజులుగా ధర్నా చేస్తుంటే వారి సమస్యలు తీర్చలేదు అంతేకాక టిడిపి కార్యకర్తలు జోలికి వెళ్ళను అని చెప్పిన నువ్వే తాడిపత్రిలో ఫ్యాక్షన్ కు మొదలు పెడతానని చెప్పడం మీ అభివాకానికి నిదర్శనం వచ్చే ఎన్నికల్లో జేసీ అస్మిత్ రెడ్డి గెలుపు ఖాయమని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల రుద్రమ నాయుడు, దడియాల ఆదినారాయణ, ఏపీ ఫైబర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉరవకొండ చందు, నీలకంఠ రెడ్డి, విశ్వనాథ్ తాంద్ర, విక్రమ్ వడ్డెర సంఘం అధ్యక్షుడు మధురాజు తదితరులు పాల్గొన్నారు.




## కొనసాగుతున్న అంగన్వాడి కార్యకర్తల దీక్షలు

**యాడికి, మేజర్ న్యూస్ :** గత 15 రోజులుగా అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్లు వారి డిమాండ్లపై నిరవధిక దీక్షను కొనసాగించారు. ప్రభుత్వం దిగివచ్చేంత వరకు దీక్షలు విరమించేది లేదంటూ వారు నినాదాలు చేశారు. 15 రోజులుగా చేస్తున్న సీఎం జగన్కు చీమకుట్టినట్లు లేనట్లు మా ఉద్యమం మరింత చేస్తామని అంగన్వాడి కార్యకర్తలు తెలిపారు.

## స్థలదాతకు ఘనంగా సత్కారం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పశు వైద్యశాలకు స్థలాన్ని ఇచ్చిన స్థలదాత జక్కన్న గారి రఘురామిరెడ్డిని ఘనంగా సత్కరించారు. గురువారం మండల కేంద్రంలోని పశు వైద్యశాల నందు ప్రారంభోత్సవానికి విచ్చేసిన తలారి ఎంపీ రంగయ్య, ఉరుకొండ ఇంచార్జి విశ్వేశ్వర్ రెడ్డిలు పశువైద్యశాలకు స్థలాన్ని ఇచ్చిన జక్కన్న గారి రఘురామిరెడ్డిలను ఘనంగా సత్కరించారు. గత 30 సంవత్సరాల క్రితం పశువైద్యశాలకు స్థలాన్ని ఇచ్చారని ఈరోజు కోట్ల రూపాయలు విలువ చేసిందన్నారు. ఇలాంటి వారిని సత్కరించడం నిజంగా తమ అదృష్టం అన్నారు.

## వందేళ్లు వర్ధిల్లండి : మెట్టు గోవింద రెడ్డి



రాయదుర్గం టౌన్ న్యూస్ : కళ్యాణం కమనీయం మీ జీవితం మీ పెళ్లి నూరేళ్లపంట అలాంటి మీ కొత్త జీవితంలో మీ పవిత్ర బంధం వందేళు వర్ధిల్లాలని ఏపీఐఐసీ ఛైర్మన్ మెట్టు గోవింద రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన గురువారం బళ్ళారి పట్టణంలో కమ్మభవన్ కళ్యాణమండపంలో నిర్వహించిన మెట్టు హనుమంత రెడ్డి వారి ఆహ్వానం మేరకు వివాహ వేడుకలో ఏపీఐఐసీ ఛైర్మన్ మెట్టు గోవింద రెడ్డి, మిత్రులతో హాజరై నూతన దంపతులు హేమంత్ కుమార్ రెడ్డి , శిరీష్ లను దీవించారు.

### అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని పరామర్శించిన వైసిపి నాయకులు



డి హీరేహాల్, మేజర్ న్యూస్ : డి హిరేహాల్ మండల పరిధిలో ఎం హనుమాపురం గ్రామం వాస్తువ్యులు ముసలప్ప గారి రామిరెడ్డి నాగలాపురం గ్రామం వైఎస్ఆర్సిపి నాయకుడు అంజి రెడ్డి మామ మూడు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నా ఆయనను బళ్లారి మేరీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడని తెలుసుకొని ఏపీఐఐసీ ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, యు సుదర్శన్ రెడ్డి, ఎర్రగుంట కేశవరెడ్డి, మురళీమోహన్ రెడ్డి, తదితరులు వైయస్సార్ కుటుంబ సభ్యులు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.

### అసత్యమైన ఆరోపణలు చేయడం
## హేయమైన చర్య - వైసిపి నాయకులు

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు వై వెంకట్రామిరెడ్డికి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక తెలుగుదేశం పార్టీ నాయకులు తప్పుడు ఫేస్బుక్, ట్విట్టర్ అకౌంట్లో అసత్యమైన పోస్టింగ్ చేస్తూ( స్వాతి రెడ్డి టిడిపి) ట్విట్టర్ మరియు ఫేస్బుక్ అకౌంట్ నుండి దిగజారడమైన రాజకీయాలకు




పాల్పడుతున్నారని మీకు చేతనైతే ధైర్యంగా ఎదుర్కోవాలని ఇలాంటి పిరికిపందుల్లాగా వ్యవహరించడం మంచిది కాదని రానున్న రోజుల్లో ప్రజలు మిమ్మల్ని బట్లు విప్పి కొట్టే రోజులు దగ్గర్లోనే వస్తున్నాయని వైసిపి నాయకులు తెలియజేశారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిపైన మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పైన అపారమైన గౌరవంతో పార్టీకి ఒక సైనికుడి లాగా పనిచేస్తున్నాడని తెలియజేస్తున్నాము అని తెలిపారు. అదేవిధంగా ఇలాంటి వాటి పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని గుంతకల్లు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా అనంతపురం ఎస్పీ సర్కు కూడా కంప్లైంట్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇలాంటి తప్పుడు అకౌంట్ల పైన ఎంక్వయిరీ చేసి కఠినంగా శిక్షించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీన జయరామిరెడ్డి, సచివాలయ కన్వీనర్ ఎండిఆర్ ఖలీల్, సింగిల్ విండో ఉపాధ్యక్షులు సోమిరెడ్డి, పోలింగ్ బూత్ కన్వీన మౌలా, జిల్లా యువజన విభాగం జాయింట్ సెక్రెటరీ అంజి, విద్యార్థి విభాగం నాయకులు వినోద్ కుమార్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ సాయి రెడ్డి, సోషల్ మీడియా నియోజక వర్గం కో-కన్వీనర్ చిన్నరాయుడు, వైఎస్సార్సిపి నాయకులు అక్రమ్, ఫైటర్ హరి, రామాంజనేయులు, పెండేకల్ వెంకటేష్, కందుల నాగిరెడ్డి, పవన్, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు



డి.హిరేహల్, మేజర్ న్యూస్ : గుమ్మగట్ట మండల కేంద్రంలో ప్రభుత్వ వైద్యశాల ఆవరణంలో గురువారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి బీసీ సెల్ ఉపాధ్యక్షులు టి శివ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుమ్మగట్ట తహశీల్దార్ బ్రహ్మయ్య, డాక్టర్ రమేష్, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు గోవిందు, గుమ్మగట్ట కాజా, రెడ్ క్రాస్ వీరన్న, ఎంఆర్పిఎస్ కలగోడు హరి, తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడీల సమ్మెపై
# అసత్య ప్రచారాలను మానుకోవాలి

రాయదుర్గం టౌన్ న్యూస్ :



రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి వర్కర్లు తమ సమస్యలు పరిష్కరించాలని గత 16 రోజుల నుండి నిరవధిక సమ్మె చేస్తుంటే ఈ సమ్మె పట్ల స్పందించి అంగన్వాడి వర్కర్ల సమస్యలను పరిష్కరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వ అందుకు విరుద్ధంగా తమ పార్టీ కార్యకర్తలను నాయకులను ఉపయోగించుకొని సోషల్ మీడియాలో అంగన్వాడి వర్కర్ల సమ్మె పట్ల వేతనాల పెంపు పట్ల అసత్య ప్రచారాలు చేయించడానికి ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తీవ్రంగా ఖండిస్తోందని యూనియన్ నాయకురాలు రాధమ్మ తెలిపారు. గురువారం 17వ రోజు అంగన్వాడి వర్కర్ల సమ్మె కొనసాగింపులో భాగంగా అంగన్వాడి వర్కర్ల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టారు. గురువారం అంగన్వాడి వర్కర్లతో కలిసి ఓబులచే రోడ్డు నందుగల పోస్ట్ ఆఫీస్ కార్యాలయం వద్ద ముఖ్యమంత్రికి రాసిన లేఖలను తపాల బాక్సులు వేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ, సోషల్ మీడియాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అంగన్వాడి వర్కర్ల సంస్థల పట్ల వారు చేసిన సమ్మె పట్ల వేతనాల పట్ల అసత్య ప్రచారాలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. కేవలం అంగన్వాడి వర్కర్ల సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి కోసం ఈ విధంగా తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. తప్పుడు ప్రచారాలు చేసే వ్యక్తులు నిజ నిజాలను తెలుసుకొని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అసత్య ప్రచారం చేస్తున్న ఈ మూరు?లు నిజ నిజాలు తెలుసుకోవాలని లేనిపక్షంలో ఈ తప్పుడు ప్రచారాలకు వ్యతిరేకంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు శోభ, ఉల్లిగమ్మ, హేమలత, లతా, రుద్రమ, అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన రఘువీరారెడ్డిని గెలిపించుకుందాం



శెట్టూరు, మేజర్ న్యూస్ : సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డి ఆదేశాల అనుసారం గురువారం గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని శెట్టూరు మండల కేంద్రంలో నిర్వహించారు. 2024 ఎన్నికల్లో రఘువీరారెడ్డిని గెలిపించుకోవడం ద్వారా నియోజకవర్గానికి జరిగే లబ్ధిని ప్రజలకు వివరించారు. నియోజకవర్గంలోని అన్ని చెరువులను కృష్ణ జలాలతో నింపడం, ఎపిఐఐసికి కేటాయించిన భూముల్లో పరిశ్రమలను తీసుకుని వచ్చి నియోజకవర్గం లోని వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించడం, టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయడం, ఇంటింటికి కొళాయి ద్వారా మంచి నీరును అందించడం,రైల్వే లైన్ పూర్తి చేయడం. వీటితో పాటు మరెన్నో అభివృద్ధి పనులు జరగాలంటే కేవలం రఘువీరారెడ్డితోనే సాధ్యమని కావున అభివృద్ధి సంక్షేమమే తన ఏకైక అజెండాగా పనిచేసే డాక్టర్ ఎన్ రఘువీరారెడ్డిని మరొకసారి కళ్యాణదుర్గం నియోజకవర్గంలో 2024 లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాంభూపాల్ రెడ్డి, పిసిసి సభ్యుడు తిమ్మప్ప,డిసిసి ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు మాల ఎర్రిస్వామి,శెట్టూరు మండల కన్వీనర్ మల్లయ్య,కంబదూరు మండల కన్వీనర్ ఈరన్న, పట్టణ అధ్యక్షుడు బోయ నాగరాజు, డిసిసి ప్రధాన కార్యదర్శి కరీం, డిసిసి కార్యదర్శులు రాజశేఖర్ రెడ్డి, చాపిరి బలరాం, కొలిమి దాదా పీర్, ఈశ్వర్ ప్రసాద్, చెన్నంపల్లి మధు, ములకలేడు గోవిందప్ప, సురేష్, మల్లేష్, ఐదుకల్లు శివన్న, చాపిరి పరమేశ్వరప్ప, రామన్న, గోళ్ళ తిప్పేస్వామి తదితరులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**జనసేన జిల్లా అధ్యక్షులు ఇంచార్జ్ టి.సి.వరుణ్**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :అనంతపురము నగరంలోని స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట కార్మికుల సమ్మె మూడో రోజు చేపట్టారు. కార్మికుల సమ్మెకు జిల్లా అధ్యక్షులు, అనంతపురము అర్బన్ ఇంచార్జ్



టి.సి. వరుణ్, , రాష్ట్ర కార్యక్రమాల ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్బిరాయలసీమ ప్రాంతీయ మహిళా కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత, నగర అధ్యక్షులు జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు మురళీకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, అంకె ఈశ్వరయ్య, జిల్లా అధికార ప్రతినిధి సాకే మురళి లు జనసేన పార్టీ తరపున మద్దతు తెలిపారు. టి.సి.వరుణ్ మీడియా తో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజల మల మూత్రాలు శుభ్రపరచి రోడ్లను కాలువలను మరియు నగరం శుభ్రంగా ఉంచి కరోనా కాలంలో కూడా తమ ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంతో పని చేశారు. అలాంటి పారిశుద్ధ కార్మికులు నేడు రోడ్లు ఎక్కారని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మునిసిపల్ మహిళా కార్మికులు టి.సి.వరుణ్ దగ్గరికి వచ్చి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్లాలని వారు కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శులు కిరణ్ కుమార్, సిద్ధూ, అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, వెంకటనారాయణ, హుస్సేన్, దరాజ్ భాష, నగర కార్యదర్శిలు లాల్ స్వామి, కుమ్మర మురళి, అంజి, సంపత్, వడ్డే వెంకటేష్, వల్లంశెట్టి వెంకటరమణ, ఆకుల అశోక్, ఆకుల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలు చేస్తున్న సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారాలు మానుకోవాలి

**- అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు పి గోవిందమ్మ**

డి హీరేహాల్, మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి వర్కర్లు తమ సమస్యలు పరిష్కరించాలని గత 16 రోజుల నుండి నిర్వేదిక సమ్మె చేస్తుంటే ఈ సమ్మె పట్ల స్పందించి అంగన్వాడి వర్కర్ల సమస్యలను



పరిష్కరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వ అందుకు విరుద్ధంగా తమ పార్టీ కార్యకర్తలను నాయకులను ఉపయోగించుకొని సోషల్ మీడియాలో అంగన్వాడి వర్కర్ల సమ్మె పట్ల వేతనాల పెంపు పట్ల అసత్య ప్రచారాలు చేయించడానికి ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తీవ్రంగా ఖండిస్తోందని యూనియన్ నాయకురాలు రాధమ్మ తెలిపారు. 17వ రోజు అంగన్వాడి వర్కర్ల సమ్మె కొనసాగింపులో భాగంగా అంగన్వాడి వర్కర్ల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టారు. గురువారం అంగన్వాడి వర్కర్ల డి హీరేహాల్ మండల కేంద్రములో నందుగల పోస్ట్ ఆఫీస్ కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి కి రాసిన లేఖలను తపాల బాక్సులు వేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ, సోషల్ మీడియాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అంగన్వాడి వర్కర్ల సంస్థల పట్ల వారు చేసిన సమ్మె పట్ల వేతనాల పట్ల అసత్య ప్రచారాలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. కేవలం అంగన్వాడి వర్కర్ల సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి కోసం ఈ విధంగా తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. తప్పుడు ప్రచారాలు చేసే వ్యక్తులు నిజ నిజాలను తెలుసుకొని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అసత్య ప్రచారం చేస్తున్న ఈ మూరు?లు నిజ నిజాలు తెలుసుకోవాలని లేనిపక్షంలో ఈ తప్పుడు ప్రచారాలకు వ్యతిరేకంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి అనురాధ, రూప, లలితమ్మ, మండల నాయకులు ఎం మల్లికార్జున అంగన్వాడి వర్కర్స్ మరియు అంగన్వాడి హెల్పర్లు పాల్గొన్నారు.





# మనసున్న మారాజు ఈ సూరన్న

మొదటి పేజీ తరువాయి

తొలగించడం వలన వారిని పరామర్శించి రూ,10,000 ఆర్థికసహాయం అందించారు.గురు ప్రసాద్ కుటుంబానికి అండగా మారుతినగర్‌కి చెందిన గురుప్రసాద్ గుండెపోటుతో మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి రూ,10,000 ఆర్థిక సహాయం అందించారు. సునీల్ కుటుంబానికి చేయూత కొత్తపేటకు చెందిన సునీల్ గుండెపోటుతో మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి రూ,10,000 ఆర్థిక సహాయం అందించారు. గూడ్స్ సెట్ కొట్టాలకు చెందిన నారాయణస్వామి కూతురు అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. 20,000 ఆర్థికసహాయం అందించారు. ఈ కార్యక్రమంలో "గోనుగుంట్ల సూర్యనారాయణ వెంట ఆయా వార్డ్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంగన్వాడీ ఉద్యోగులు మున్సిపల్ కార్మికులకు మద్దతుగా ఆర్థిక సహాయం ఇదిలా ఉంటే అంగన్వాడి ఉద్యోగులు కార్మికులకు తన సంపూర్ణ మద్దతు తెలిపి రూ, లక్ష విరాళంగా అందించారు. అంతేకాకుండా మున్సిపల్ కార్మికుల రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం తెలిపి రూ. 50 వేల రూపాయలు విరాళంగా అందించారు. అంగన్వాడి ఉద్యోగులు, కార్మికుల న్యాయమైన డిమాండ్, మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం తన వంతు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు.

# నాలుగున్నరేళ్లలో తోపుదుర్తి కుటుంబం మాత్రమే అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి

శ్రీ సత్య సాయి జిల్లా చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో వైసీపీకి చెందిన పలువురు కీలక నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. సుమారు 15 మంది నాయకులు వారి అనుచరులతో కలిసి మాజీ మంత్రి పరిటాల సునీత ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా సునీత వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో చెన్నేకొత్తపల్లి గ్రామం నుంచి గంగన శివారెడ్డి, గంగాధర, లోకనాథ్ రెడ్డి, శివయ్య, అశ్వర్థరెడ్డి, పల్లెన్నగారి పల్లి గ్రామం నుంచి రాఘవ రెడ్డి, గాలి రాజారెడ్డి, గంగన నారాయణ రెడ్డి, గంగన చంద్రశేఖర్ రెడ్డి, తాతిరెడ్డి, గోపాలరెడ్డి, హరియాన్ చెరువు గ్రామం నుంచి గుడిబండ చంద్రాయుడు, వెంకటాంపల్లి రమణారెడ్డి, ఒంటికొండ అంకే భాస్కర్, చిన్నపేట కేశన్న తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఏ పని చేయాలన్నా స్వేచ్ఛ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడ అభివృద్ధి కానీ తమకు ప్రాధాన్యత కానీ ఈ నాలుగున్నర ఇళ్లలో కనిపించలేదన్నారు. అందుకే తాము తెలుగుదేశం మీద నమ్మకంతో పార్టీలోకి వచ్చినట్లు తెలిపారు. మరోవైపు పరిటాల సునీత మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే సోదరులతో విసిగిపోయి చాలామంది వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీలోకి రావాలని అనుకుంటున్నారన్నారు. కానీ ఎమ్మెల్యే సోదరులు వారిని బెదిరింపులకు గురిచేస్తూ అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ హయాంలో చేసిన అభివృద్ధి తప్ప నియోజకవర్గంలో ఎక్కడ అభివృద్ధి అన్నదే లేదన్నారు. మా హయాంలో వచ్చిన రోడ్లు వేస్తుంటే



ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అడ్డుకోవడమే కాకుండా మరో సంస్థకి కాంట్రాక్ట్ ఇచ్చారన్నారు. వారిని కూడా పనులు చేయనివ్వకుండా కమీషన్ల కోసం బెదిరించారన్నారు. ఇప్పుడు ఆ నెపాన్ని తమపై నెట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా మమ్మల్ని నిలదీయాలని ప్రజలకి చెబుతున్నారని మండిపడ్డారు. నాతో పాటు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఏ గ్రామంలోకి వెళ్లినా.. ప్రజలు ఎవరిని నిలదీస్తారో తెలుస్తుందన్నారు. పేరూరు డ్యామ్ కు నీరందించేందుకు రిజర్వాయర్లు నిర్మిస్తామని చెప్పిన ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఇప్పటివరకు ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేకపోయారన్నారు. అదే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఉండి ఉంటే ఈపాటికి అన్ని ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తై రాప్తాడు నియోజకవర్గం సస్యశ్యామలంగా ఉండేదని సునీత అన్నారు. రాప్తాడుతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వైసిపి పాలనతో ప్రజలు విసిగిపోయారని మరో నాలుగు నెలల్లో టిడిపి అధికారంలోకి వస్తుందన్నారు. ఉమ్మడి జిల్లాలోని 14 సీట్లు కచ్చితంగా టిడిపి గెలుస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. పార్టీలోకి వచ్చిన నాయకులందరూ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. పాత నాయకులు కొత్తగా వచ్చిన వారితో కలిసిపోయి పని చేయాలని ఆమె సూచించారు. వైసీపీ ప్రభుత్వంతో విసిగిపోయి తెలుగుదేశం పార్టీలో చేరాలనుకున్న వారికి పరిటాల కుటుంబం తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయని.. ఎవరూ ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు.

## జిల్లాలో సంక్షేమ పథకాలను
# విజయవంతంగా అమలు చేయాలి

### జిల్లా ఇంచార్జి కలెక్టర్ కేతన్ గార్గ్



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం నుంచి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వైఎస్సార్ పెన్షన్ కానుక, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, తదితర పథకాల అమలుపై రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని విసి హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఇంచార్జి కలెక్టర్ కేతన్ గార్గ్, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో వైఎస్సార్ పెన్షన్ కానుక, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా పథకాలను విజయవంతంగా అమలు చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయా ప్రభుత్వ పథకాల కింద నిర్వహించే కార్యక్రమల కోసం ముందుగానే షెడ్యూల్ ను సిద్ధం చేసుకోవాలన్నారు. ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకొని షెడ్యూల్ ని రూపొందించుకోవాలని, ఆయా కార్యక్రమాల్లో వారు పెద్దఎత్తున పాల్గొనేలా చూడాలన్నారు. జనవరి ఒకటో తేదీ నుంచి 8వ తేదీ వరకు వైఎస్సార్ పెన్షన్ కానుక కింద కార్యక్రమాలు నిర్వహించాలని, జనవరి 23వ తేదీన వైఎస్సార్ ఆసరా కార్యక్రమం, ఫిబ్రవరి 5వ తేదీన వైఎస్సార్ చేయూత పథకం ప్రారంభించడం జరుగుతుందని, చేయూత కింద 5 నుంచి 14వ తేదీ వరకు కార్యక్రమాలు చేపట్టాలని, ఆయా పథకాల కింద మండల, గ్రామ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆయా కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇందుకోసం ముందుగానే అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, ఇందులో ఎక్కడ పొరపాట్లు జరగకూడదన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, సిపిఓ అశోక్ కుమార్ రెడ్డి, మెప్మా పిడి విజయలక్ష్మి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, డిటిడబ్ల్యూఓ అన్నాదొర, బీసీ వెల్ఫేర్ ఈడి సుబ్రహ్మణ్యం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పాడి పరిశ్రమ, పశు వైద్యానికి జగన్ ప్రభుత్వం పెద్దపీట

### దేశ చరిత్రలోనే ఏపీ ప్రభుత్వ సేవలు ఆదర్శనీయం

### బెలుగుప్పలో రూ.30లక్షలతో నిర్మించిన పశువైద్య భవనం ప్రారంభోత్సవం

### పాల్గొన్న ఎంపీ తలారి రంగయ్య, నియోజవర్గ ఇన్చార్జి విశ్వేశ్వర రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** పశు సంపద పుష్కలంగా ఉన్నప్పుడే అసలైన అభివృద్ధి సాధ్యపడుతుందన్న గాంధీజీ మాటలను స్ఫూర్తిగా తీసుకుని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పశు సంపద, పాడి పరిశ్రమ, పశు వైద్యానికి పెద్దపీట వేస్తున్నారని ఉరవకొండ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ తలారి రంగయ్య తెలిపారు. బెలుగుప్ప మండల కేంద్రంలో రూ.30లక్షలు ఎంపీ నిధులతో నిర్మించిన పశువైద్య ఆసుపత్రిని గురువారం నియోజకవర్గ ఇంచార్జ్ వై. విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ తలారి రంగయ్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీలో వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి అందిస్తున్న సేవలు దేశ చరిత్రలోనే ఆదర్శంగా నిలిచాయన్నారు. ప్రతీ వెయ్యి మూగజీవాల వైద్య సేవలకు ఒక వెటర్నరీ అసిస్టెంట్‌ను నియమించిన ఘనత సీఎంకే దక్కుతుందన్నారు. ప్రజలకు 108 తరహాలో త్వరలో వెటర్నరీ అంబులెన్స్‌లు అందుబాటులోకి తెచ్చారని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో మూగజీవాలకు కష్టంవస్తే మండల, నియోజకవర్గ కేంద్రాల్లోని ఆస్పత్రులకు తరలించాల్సి వచ్చేదని, ఇప్పుడు ఊరిలోనే వైద్యసేవలు అందజేస్తున్నట్టు వెల్లడించారు. పాడి పరిశ్రమ అభివృద్ధికి, రైతులకు అదనపు ఆదాయం వచ్చేలా పటిష్ట ప్రణాళికలను ప్రభుత్వం రూపొందించిందన్నారు. రైతన్న అభివృద్ధి చెందాలంటే పశు సంపద ముఖ్యమని పశుసంపద పెరిగితే దేశం అభివృద్ధి చెందుతుందని గత 20 సంవత్సరాలు కిందట భారతదేశంలో పాడిపంటలతో తులనాడేదని క్రమంగా తగ్గడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పశు సంపద పెరగడానికి మనమందరం కృషి చేయాలని పేర్కొన్నారు. పశు సంపద పెరగడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ప్రత్యేకమైన చర్యలు చేపట్టిందని పశు సంపదల ఏమైనా ఇబ్బందులు ఉంటే 1962 నెంబర్ కిఫోన్ చేయాలని తెలిపారు జగన్ ప్రభుత్వం వచ్చిన వెంటనే పాలు ఉత్పత్తి పెరిగింది అన్నారు. దేశములో అగ్రగామిగా ఉన్న అమూల్ సంస్థతో ఒప్పందం ప్రభుత్వం కుదుర్చుకుందని ప్రజలకు మేలు చేసినప్పుడే తమకు ఆనందంగా ఉంటుందని ఎంపీ రంగయ్య పేర్కొన్నారు. పశు వైద్యశాల లేక రైతులను ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి తన దృష్టికి తేవడంతో తమ నిధులు నుండి 30 లక్ష రూపాయలు ఇవ్వడం జరిగిందనిని నిధులు మంజూరైన ఆరు నెలలో క్వాలిటీతో పశు వైద్యశాల భవనం నిర్మాణం జరిగిందన్నారు. ఈ భవన నిర్మాణం తొందరగా నిర్మించిన సింగల్ విండో అధ్యక్షులు శివలింగప్ప ను అభినందించారు. అధికారులు మాట్లాడుతూ బెలుగుప్ప మండలంలో ఆవులు గేదలు మేకలు గొర్రెలు పశువుల లక్షకుపైగా ఉన్నట్లు తెలిపారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రమేష్ పశువులకు గొర్రెలకు మేకలుగా ప్రత్యేక శ్రద్ధ పెట్టి చికిత్స అందించడం జరుగుతుందని బెలుగుప్ప కావాల్సిన మందులను వ్యాక్సిన్ లను అధిక శాతం లో ఇవ్వడం జరుగుతుందని అంతేగాక 99.9 శాతం వ్యాక్సిన్లను మందులను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని అధికారులు తెలిపారు. అనంతరం రైతులు, అధికారులు ఎంపీ, మాజీ ఎమ్మెల్యేకి కామధేనువు జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ తలారిరంగయ్య, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, సర్పంచ్ సాలిబాయి, పశుసంవర్ధక శాఖ జెడి సుబ్రహ్మణ్యం, ఏడిలు వెంకటేష్, శ్రీనివాస్ గుప్తా, ఏడి రమాకాంత్, డాక్టర్ రమేష్, పంచాయతీరాజ్ ఈ ఈ చంద్రశేఖర్, ఏఈ సుధాకర్, సహకార సంఘ అధ్యక్షుడు శివలింగప్ప, జెడ్పిటిసి మమత త్రిలోక్ రెడ్డి, కన్వీనర్ మచ్చన్న, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ నాగిరెడ్డి, ఎంపీడీవో రామచంద్ర, ఎస్ఐ శివ, స్థలదాతలు రఘురామి రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఎంపిటిసి శకుంతలబాయి, ఈశ్వర్ లు, సర్పంచ్లు రామి రెడ్డి మారుతి రెడ్డి, వైస్ సర్పంచ్ పాతన్న, కర్ణాకర్, గురుమూర్తి, పూల ప్రసాద్, వైస్సార్సీపీ నాయకులు, పశు వైద్యశాల సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ ఆడి ఉత్తేజాన్ని నింపిన ఎస్పీ

మొదటి పేజీ తరువాయి

ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, తాడిపత్రి డీఎస్పీ సి.ఎం గంగయ్య, ట్రైనీ డీఎస్పీ హేమంత్ కుమార్, సి.ఐ లు శంకర్ రెడ్డి, దేవానంద్, ఆర్ ఐ లు హరికృష్ణ, రాముడు, పలువురు ఎస్సైలు, ఆర్ ఎస్ ఐ లు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్, శ్రీనివాసుల నాయుడు, శివప్రసాద్, సరోజ, తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగ సాధనే లక్ష్యంగా సన్నద్ధం కావాలి

### బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** గ్రూప్ 2 పరీక్షలు రాసే విద్యార్థులు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉద్యోగ సాధన లక్ష్యంగా సన్నద్ధం కావాలని బిసి స్టడీ సర్కిల్ సంచాలకులు కుష్బూ కొఠారి, కలెక్టరేట్ తహశీల్దార్ మారుతి సూచించారు. గ్రూప్ 2 ఉచిత శిక్షణకు ఎంపికైన అభ్యర్థుల కు గురువారం బీసీ స్టడీ సర్కిల్లో ఉచిత శిక్షణ తరగతులను వారు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ అభ్యర్థులు ప్రణాళిక బద్ధంగా చదివి, ఉచిత శిక్షణలో అధ్యాపకులు చెప్పే సిలబస్ ను , మేలుకువలను పాటించాలని చూపించారు. తరగతులకు గైర్హాజరు కాకుండా ప్రతిరోజు రెగ్యులర్ గా అటెండ్ కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ స్టడీ సర్కిల్ కోఆర్డినేటర్ రవీంద్ర, అకౌంటెంట్ వెంకటసుబ్బయ్య, లైబ్రరీయన్ శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్ జయప్రకాష్ నాయుడు, అటెండర్లు గోపాల్ నాయక్, నాగరాజు, జిలాన్, అధ్యాపకులు ప్రభాకర్ రెడ్డి, బసిరెడ్డి, సహదేవుడు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు మనదే : టిడిపి ఇన్చార్జ్ కందికుంట

**– తెదేపాలో చేరిన తనకల్లు మండల వైసీపీ నాయకులు**



కదిరి, మేజర్ న్యూస్ : రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అధికారం చేపడుతుందని, భవిష్యత్తు మనదేనంటూ కదిరి తెదేపా ఇంచార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. గురువారం పట్టణం లోని తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ గౌ కంది కుంట వెంకటప్రసాద్ నివాసంలో దేశాయి విధుర శేఖర్ రెడ్డి, హరినాథ్ రెడ్డి , మండల కన్వీనర్ తొట్లి రెడ్డి శేఖర్ రెడ్డి, నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో 25 మంది వైసీపిని వీడి టిడిపిలో చేరారు. పార్టీలోకి చేరిన వారిలో తనకల్లు మండలం గుంజు వారిపల్లి కి చెందిన వైసిపి నాయకులు ఎన్. సుధాకర్ వాల్మీకి ఎన్ .రాజ శేఖర్, మార్పూరి శివన్న, ఎం. వెంకట దాసు ,మాయకుంట్ల వెంకటరమణ, రాయ పాటి వెంకటరమణ, ఇడగొట్టు శ్రీనివా సులు, మార్పురి లక్ష్మ న్న ,గంగన్న, ఎం.వెంకటరమణ ,గంగన్న,కె.మహేష్ ఉండగా వారందరికీ టిడిపి ఇన్చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ పార్టీ కండువాలు వేసి సాధారణంగా ఆహ్వా నించారు. ఈ కార్య క్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మా భాష ,మాధవరెడ్డి, శ్రీధర్ రెడ్డి ,బూత్ కమిటీ నాయకులు, రెడ్డివారి పల్లి గ్రామ స్తులు మునియప్ప, వెంకటప్ప, సూర్యనా రాయణ తదితరులు పాల్గొన్నారు.

## భగవద్గీత పారాయణంలో జిల్లా స్థాయిలో సత్తా చాటిన మడకశిర చిన్నారులు..



మడకశిర మేజర్ న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన భగవద్గీత పారాయణ పోటీల్లో మడకశిర ప్రాంత చిన్నారులు ప్రతిభ కనబరిచి సత్తా చాటరని శిక్షకులు గీత ' సునితా తెలిపారు. ఈ పోటీ పరిక్షల్లో పట్టణం లోని మాతా ఆంగ్ల మాధ్య భాషా పాఠశాల కు చెందిన 8 వ తరగతి చదువుతున్న ప్రణతి అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి అందుకొందని పేర్కొన్నారు. మండల పరిధిలోని ఆమదాల గొంది గ్రామంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న లహరి ద్వితీయ బహుమతిని పొంది ఉమ్మడి జిల్లాస్థాయిలో మడకశిర ప్రాంత కీర్తిని తమ విద్యార్థులు వెదజెల్లింప చేసారని శిక్షకులు తెలిపారు. గురువారం కోట వెంకటేశ్వర ఆలయంలో ప్రతిభ కనబరిచి బహుమతులు సొంతం చేసుకున్నా చిన్నారులు ప్రణతి , లహరిని శిక్షకులు గీత , సునీత లు ప్రశంశలతో ముంచెత్తారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



మడకశిర మేజర్ న్యూస్ : గుర్తు తెలియని మృత దేహం గుర్తించిన గ్రామీణులు పోలీసులకు చేరవేసిన సంఘటన గురువారం వెలుగు చూసింది . మండలం పరిధిలోని మడకశిర – పావగడకు ప్రధాన రోడ్డు నడుము ఆమీదాలగొంది గ్రామం సమీపంలో రోడ్డు ప్రక్కన పడివున్న గుర్తుతె లియని ఒక మగ వ్యక్తి మృత దేహంను గ్రామవాసులు గుర్తించి మడకశిర పోలీసులకు సమాచారం అందించారు. మృత దేహం పడివున్న స్థితిని బట్టి చూస్తే ఏలాంటి అనుమానాస్పద సంఘటన పరిస్థితులు అగుపించిక పోవడంతో మతిస్థిమితం కోల్పోయి , లేదా బిచ్చగాడు రోగం ముదిరి ప్రాణాలు కోల్పోయి వండవచ్చు అన్న కోణంలో పోలీసులుఅనుమానిస్తున్నారు. ఏది ఏమైనప్పటికి మృతుడికి సంబంధించి వివరాలు ఎవరికైనా తెలిస్తే మడకశిర ఎస్ఐ సెల్ నంబరు 94901 12475 , సర్కిల్ అధికారి 9440796820 లకు సమాచారం అందించి సహకరించాలని పట్టణ ఎస్ ఐ సాకే లోకేష్ కోరారు .

## శిరిడీ సాయిబాబా సేవా సంఘం నూతన సంవత్సర క్యాలెండరు ఆవిష్కరణ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలో ని వేమన టెలిఫోన్ భవన్ సమీపంలో ఉన్నశిరిడి సాయిబాబా సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం శిరిడీ సాయిబాబా మందిరం కమిటీ ఆధ్వర్యంలో బాబా 2024 నూతన సంవత్సర క్యాలెండరును గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మందిరం కమిటీ అధ్యక్షులు వైకుంఠం జయచంద్ర చౌదరి మాట్లాడుతూ, ప్రతి యేటా మాదిరే ఈ యేడాది 2024 బాబా క్యాలెండరును ఆవిష్కరించి, భక్తులకు అందజేస్తున్నామన్నారు. మందిర కమిటీ ఆధ్వర్యంలో నిత్య అన్నదానం తో పాటు అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తున్నామని, వచ్చే సంవత్సరంలో కూడా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మందిరం ఉపాధ్యక్షులు పసుపులేటి కృష్ణమూర్తి, కార్యదర్శి ఆర్.జె.వెంకటస్వామి, కార్యవర్గ సభ్యులు రాఘవేంద్ర గుప్తా వెంకటేశ్వర్లు, పి రవి ప్రకాష్, జిబి మెంబర్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



# లక్ష ఓట్ల మెజారిటీతో గెలుస్తా.!

**–వైసీపీ కబ్జాలు, అరాచకాలు, దాడులకు అడ్డుకట్టవేస్తా..**

**– వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం నిర్వీర్యమైపోయింది..**

**– ప్రభుత్వంపై దుమ్మెత్తిపోసిన మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల**



**ధర్మవరం మేజర్ న్యూస్ :** వచ్చే సార్వత్రిక ఎన్నికలలో ధర్మవరం నుంచి పోటీ చేసి లక్ష ఓట్ల మెజారిటీతో గెలిచి తీరుతానని మాజీ ఎమ్మెల్యేగోనుగుంట్ల సూర్యనారాయణ స్పష్టం చేశారు. గురువారం స్థానిక తన వ్యక్తిగత కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వైసీపీ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి నియోజకవర్గంలో రౌడీయిజం, దౌర్జన్యం పెచ్చుమీరి ఆఖరికి పేదల భూములను కూడా బెదిరించి లాక్కున్నారన్నారు. తమ ప్రభుత్వం రాగానే ఇక్కడ అరాచకాలపై ప్రత్యేక సిట్ వేసి అందరి బాగోతాలు బయటకు తీసి వారు దోచుకున్న సొమ్మంతా కక్కిస్తానని ఆయన "హెచ్చరించారు. గరుడంపల్లి వద్ద 15ఏళ్ల క్రితం సోలార్ ప్లాం టుకోసం ఎకరా రూ.3లక్షలతో కొనుగోలు చేయగా వైసీపీ ప్రభుత్వం అదికారంలోకి రాగానే ఆ ప్లాటు యజమానిని బెదిరించి అంతే ధరకు దాదాపు వంద ఎకరాలకు పైగా ఎమ్మెల్యేకేతిరెడ్డి తమ బినామి పేర్లతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. 2009లో ఖాళీ సూట్కేసుతో వచ్చిన కేతిరెడ్డి ఇప్పుడు 628 ఎకరాలు కొనుగోలు చేశారంటే అదంతా ఎవరి సొమ్ముఅని ప్రశ్నించారు. జగనన్న టౌన్ షిప్ పక్కన కొందరు రైతులను బెదిరించి భూములను లాక్కోవడమే కాకుండా నిబంధనలకు విరుద్ధంగా అక్రమ లేఔట్లను వేసి ఆ ప్లాట్లను చేనేతల ప్రముఖలను బెదిరించి అమ్ముకోవడం విషయం అందరికి తెలిసిందేనన్నారు. ఎకరా రూ.10లక్షలకు తక్కువ ధరకే కొనుగోలు చేసి సెంటు రూ.4 లక్షలు అమ్మకాలు నిర్వహించి పేదల సొమ్ము దోచుకున్నట్టు కాదా అంటూ ఆయన ప్రశ్నించారు. ఇందు కోసం స్థానిక ఆర్డీఓ, తహసీల్దార్ పూర్తిగా సహాయ సహకారాలు అందించారని, మా పార్టీ అధికారంలోకి రాగానే రెవిన్యూ అధికారులు ఎక్కడున్న కచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. పేదల కోసం తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 780 ఎకరాలు ఇంటి స్థలాల కోసం సేకరిస్తే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకిరాగానే ఎమ్మెల్యే బినామి పేర్లతో రాయం చుకున్నారన్నారు. 2014– 2019 ఎమ్మెల్యేగా ఉండగా చంద్రబాబునాయుడు, లోకేశ్, కేంద్ర ప్రభుత్వం సహకారంతో నియోజకవర్గానికి 3387 కోట్ల రుపాయిలతో అభివృద్ధి చేస్తే కేతిరెడ్డి మాత్రం 3400 కోట్లకు అవినీతికి పాల్పడ్డారని తద్వారా ఎందరో ఆత్మహత్యలకు కారకుడయ్యారన్నారు. రేగాటిపల్లి, చిగిచెర్ల సొసైటీ భూములలో అధికార పార్టీ నాయకులు తమ ఇష్టారాజ్యాంగ పంపిణీచేశారన్నారు. కేవలం వైసీపీలో ఉన్న వారికి మాత్రమే కోటీశ్వరులకు పట్టాలు ఇచ్చారే కానీ అసలైన అర్హులకు మాత్రం మొండిచేయి చూపారన్నారు. అధికారంలోకి రాగానే ఈ భూములన్నీ తిరిగి స్వాధీనం చేసుకుని పార్టీలకుఅతీతంగా అర్హులైన ప్రతిలబ్దిదారునికి భూములు దక్కేలా చర్యలు తీసుకుంటానన్నారు. ఎమ్మెల్యే వద్దే కంకర కొనుగోలు చేయాలని వారు అడిగినంత డబ్బులు ఇచ్చుకునే దుస్థితి నేడు ఏర్పడిందన్నారు. అదేవిధంగా చిత్రావతి నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తూ రోజుకు రూ.2కోట్లు చొప్పున వెనుకేసుకు వస్తున్నారని, ప్రభుత్వానికిమాత్రం నామమాత్రంగా చెల్లించి మిగిలిన సొమ్మంత పంచుకుని తింటున్నారన్నారు. మైనింగ్ డైరెక్టర్ మాత్రం గురువింద గింజల వ్యవహరిస్తూ ఉచితంగా ఇసుకను అందిస్తున్న చంద్రబాబునాయుడుపైనే కేసు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ఇసుకలో రూ. 1700 కోట్లు దోచుకుని ప్రభుత్వానికి మాత్రం రూ.330 కోట్లు మాత్రమే చెల్లించారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అన్నిరంగాల్లో పూర్తిగా విఫలమై ధరల్లో మాత్రం దూసుకుపోతోందన్నారు. ఏది కొనాలన్న అప్పటికి ఇప్పటికి 10రెట్లు అధికంగా చెల్లించుకునే దుస్థితి నేడు పేదలకు ఎదురవుతుందన్నారు. కేతిరెడ్డి నీకు దమ్ముదైర్యం ఉంటే అసలు నీకు సత్తా ఉంటే దర్మవరంచెరువుకు హంద్రీనీవాతో నింపితే రాజకీయాలు వదలిలేస్తానని ఆయన పేర్కొన్నారు. బత్తలపల్లిలో రామ య్య అనే వ్యక్తిని చంపి ఇదేమని ప్రశ్నించి అతని తనయుడిపైనే హత్యాయత్నం కేసు నమోదు చేయడం చూస్తుంటే ఇక్కడ పోలీసులు కేతిరెడ్డికి ఎలా ఊడిగం చేస్తున్నారో స్పష్టమవుతుందన్నారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి నిత్యం పేదప్రజలను బెదిరించి రౌడీయిజం చేస్తూ వారిభూములను ఇతరరత్రా స్వాధీనం చేసుకుని నిలువనీడ లేకుండా చేస్తున్నాడన్నారు. ఎవరైన ప్రశ్నిస్తే చంపుతానంటూ బెదిరిస్తావా ఎంతమందిని చంపుతావో దమ్ముంటే రా అంటూ సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో గోనుగుంట్ల అనుచరులు డిష్ రాజు, చిగిచెర్ల అరవిందరెడ్డి, తుంపర్తి పరమేశ్, చిలకం సూర్యనారాయణరెడ్డి, దుస్సాక్రిష్ణ, దేవేంద్రనాథ్ రెడ్డి, గంధమనేని నారాయణస్వామి, మార్కెట్ రహీం, బోడగలగిరిధర్, బెస్తశివ పాల్గొన్నారు.

## అనంతలో మరో కోవిడ్ కేసు నమోదు

**– అప్రమత్తంగా ఉండాలని అధికారుల ఆదేశం**

**– నిర్లక్ష్యం వహిస్తే పెను ప్రమాదం తప్పదని హెచ్చరిస్తున్న వైద్యులు**

అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : మాస్కే కవచంగా ప్రస్తుతం వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. కోవిడ్ జె ఎన్ వన్ వేరియంట్ తో తన పంజాను విసురుతోంది. బుధవారం రెండు కేసులో నమోదైన పరిస్థితి ఉండగా, గురువారం మరో కేసు నమోదయింది. అనంతపురం రూరల్ మండలం పరిధిలోని కోడిమీలో పాజిటివ్ కేసు నమోదు అయినట్లు అధికారులు వెల్లడించారు. జిల్లాలో ప్రస్తుతం మూడు కేసులు ఉన్నట్లు వారంతా ఐసోలేషన్లో చికిత్స పొందుతున్నట్లు అధికారులు వెల్లడించారు. భౌతిక దూరం పాటించకుండా మాస్క్ లేకుండా ఇష్టానసారంగా వ్యవహరించడం ద్వారా కేసులు మరింతగా పెరిగే అవకాశం ఉందని వైద్యులు నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇదే తనతో కొనసాగితే పెను ప్రమాదం తప్పదని అంటున్నారు. గతంలో ఇలాంటి వ్యవహారమే నడుస్తున్న నేపథ్యంలో మరోసారి కోవిడ్ తన పంజా విసురుతోందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా లేకపోతే మరిన్ని కేసులు పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. అయితే దీనికి సంబంధించి ఎలాంటి జాగ్రత్తలు పాటించాలని పలు అంశాలపై వైద్యాధికారులు చర్చిస్తున్నారు.

## జనవరి 6న జేఎన్టీయూ 13వ స్నాతకోత్సవం



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** జేఎన్టీయూ అనంతపురం విశ్వవిద్యాలయం 13 వ స్నాత కోత్సవం వచ్చే నెల 6 న నిర్వహిస్తున్నామని ఉపకులపతి ఆచార్య జి. రంగ జనార్ధన గురువారం తెలిపారు. ఈ స్నాతకోత్సవంలో భాగంగా గౌరవ డాక్టరేట్ ను ఆచార్య కే. బాల వీరా రెడ్డి, మాజీ ఉపకులపతి విశ్వేశ్వరాయ టేక్నాలజీకల్ యూనివర్సిటీ బెళగావి కి ప్రధానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ స్నాతకోత్సవానికి ముఖ్య అతిది :గా ట్రాయ్ మాజీ చైర్మన్, నావల్ రీసెర్చ్ బోర్డు డి ఆర్ డి ఓ ఆచార్య వి. సత్యనారాయణ రాజు పాల్గొంటున్నట్లు ఉపకులపతి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ మరియు కులపతి కార్యాలయం నుండి ఉత్తర్వులు అందాయని ఉపకులపతి తెలిపారు. ఆచార్య కే. బాలవీరా రెడ్డి అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థి 1958–1963 బ్యాచ్ అన్నారు. ఈయన కర్ణాటక రీజనల్ ఇంజినీరింగ్ కళాశాల సూరత్ కల్ (కర్ణాటక) వివిధ హోదాలలో పనిచేశారు. డైరెక్టరేట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ కర్ణాటక, ఉపకులపతి, విశ్వేశ్వరాయ టేక్నాలజీకల్ యూనివర్సిటీ, బెళగావి, చైర్ పర్సన్, బోర్డ్ ఆఫ్ గవర్నర్స్, ఎన్ఐటి, సూరత్ కల్, అంతే కాకుండా వివిధ కమిటీలలో చైర్మెన్ గా మరియు మెంబర్ గా ఉన్నారు. వివిధ అవార్డులను కూడా అందుకున్నారని ఉపకులపతి తెలియజేశారు.

# ఉషశ్రీ వద్దు.. శంకరనారాయణ ముద్దు



**-శంకర్‌నారాయణకు ఎమ్మెల్యే టికెట్టు నిరాకరించడం సరికాదు**
**-అధిష్టానంను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపణ**
**-మహిళా మంత్రిపై ఆరోపణలు కూడా చూడాలని సూచన**
**-పదవులకు రాజీనామా చేస్తామని వైకాపా నాయకులు హెచ్చరిక**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** కొంత మంది అధిష్టానం వద్ద శంకర్‌నారాయణ రెడ్లకు వ్యతిరేకి అని చాడీలు చెప్పిన కారణంగా ఎమ్మెల్యే టికెట్టును నిరాకరించడం సరికాదని పలువురు వైకాపా నాయకులు అన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో వారు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెనుకొండ నియోజకవర్గానికి ఎంతో అభివృద్ధి చేయడంతో పాటు పార్టీ స్థాపించిన నాటి నుండి అధిష్టానం ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తున్నమాలగుండ్ల శంకర్‌నారాయణకు ఎమ్మెల్యే టికెట్టు ఇవ్వకుండా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఉషశ్రీ చరణ్‌కి టికెట్టు కేటాయించడం సబబు కాదని అధిష్టానం పునరాలోచించాలని వారు కోరారు. పెనుకొండలోని స్థిర నివాసం ఏర్పరచుకోవడంతో పాటు గడపగడపకు తిరిగి పార్టీని విస్తృతంగా ప్రచారం చేయడంతో 2019లో ఆయన ఘన విజయం సాధించారని, 10ఏళ్ల పాటు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన శంకర్‌నారాయణను కాదని మరొకరికి టికెట్టు కేటాయిస్తే పార్టీ ఓడిపోతుందని వారు హెచ్చరించారు. శంకర్‌నారాయణకు కాకుండా ఏ ఒక్కరికి టికెట్టు ఇచ్చిన తమ పదవులకు రాజీనామా చేస్తామని వారు హెచ్చరించారు. వైకాపా పార్టీని స్థాపించిన రోజే కాంగ్రెస్ పార్టీలో పదవుల్లో ఉన్న మేమంతా ముకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీ రాజీనామాలు చేసి రాష్ట్రంలోనే పార్టీ కోసం రాజీనామా చేసిన వారిలో ప్రథమంగా నిలిచామని, నేడు కూడా శంకర్ నారాయణకు టికెట్టు ఇవ్వకపోతే రాష్ట్రంలోనే మొదటి సారిగా రాజీనామాలు చేసిన వారి జాబితాలో నిలుస్తామని వారన్నారు. మంత్రి ఉషశ్రీచరణ్‌పై కూడా అనేక ఆరోపణలు ఉన్నాయని, కబ్జా కోరుగా, అవినీతి పరురాలుగా, కార్యకర్తలను వేధించిన వారిగా ఆరోపణలు ఉన్నాయని, అట్టి ఆరోపణలను కూడా అధిష్టానం చూసి నిర్ణయాలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో ఉషశ్రీ వద్దు, శంకర్‌నారాయణ ముద్దు, జై శంకర్‌నారాయణ అని నినాదాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనరసు, పట్టణ అధ్యక్షుడు ధనుంజయరెడ్డి, ఎంపిపి ప్రమీల నరసింహమూర్తి, స్థానిక సర్పంచ్ సరోజా నాగేనాయక్, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, సింగల్‌విండో ప్రసిడెంట్లు శంకర్‌రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, ఉపసర్పంచ్ రాజారెడ్డి, మార్కెట్ యార్డు ఉపాధ్యక్షులు నూరుల్లా, సర్పంచులు రామాంజినేయులు, అశ్వర్థరెడ్డి, సచివాలయ కన్వీనర్ సమరసింహారెడ్డి, రంగారెడ్డి, బుల్లెట్ బాబు, వీరనారాయణరెడ్డి, అంగడి నారాయణరెడ్డి, సత్యనారాయణతో పాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# విద్యార్థుల విజయోత్సవ ర్యాలీ..

**జూడో పోటీలలో ఛాంపియన్షిప్ సాధించిన నసనకోట విద్యార్థులు.. పిడి చామంతి**




**రామగిరి మేజర్ న్యూస్:** అనంతపురంలో జరిగిన ఆర్డిటి జూడో సెంట్రల్ పోటీలలో నసనకోట ఉన్నత పాఠశాల విద్యార్థులు ఛాంపియన్షిప్ సాధించారని తెలియజేశారు. ఈనెల 23, 24వ తేదీలలో జరిగిన జూడో సెంట్రల్ లీగ్ పోటీలలో పెనుగొండ జోన్ లో నసనకోట విద్యార్థులు బాలికల విభాగంలో హరిణి గోల్డ్ మెడల్, సుమలత గోల్డ్ మెడల్, తేజస్విని సిల్వర్ సిల్వర్ మెడలను సాధించారు .అలాగే బాలుర విభాగంలో రఘురాం గోల్డ్ మెడల్, విజయరాజు గోల్డ్ మెడల్, ముద్దుకృష్ణ గోల్డ్ మెడల్, సాయిచరణ్ గోల్డ్ మెడల్ సాధించి ఓవరాల్ ఛాంపియన్షిప్ ను కూడా సాధించడం జరిగిందని పిడి చామంతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నాగరత్న, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు. అలాగే గ్రామంలో విద్యార్థులకు విజయోత్సవ ర్యాలీని నిర్వహించడం జరిగింది.

## ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన

**ధర్మవరం మేజర్ న్యూస్ :** ఈవీఎంల ద్వారా ఓటు హక్కు ఏ విధంగా వినియోగించుకోవాలని ప్రదర్శన కార్యక్రమాన్ని గురువారం ఎంఈఓలు గోపాల్నాయక్, రాజేశ్వరిలు నిర్వహించారు. స్థానిక శ్రీసత్యకృపమహిళా డిగ్రీ కళాశాలలో ఈవీఎం లో ఓటు ఎలా వేయాలని విద్యార్థులకు సూచించారు. మీరు ఓటు వేసినప్పుడు ఆ ఓటు ఏ సింబల్ కుపడిందో ఆ సింబల్ను వీవీప్యాట్లో చూడవచ్చన్నారు.ఓటు అనేది మన రాజ్యాంగం ప్రతిఒక్కరికి కల్పించిన హక్కు ఐదేళ్లకు ఒకసారి వచ్చే ఓటును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డోలా పెద్దిరెడ్డి, ప్రిన్సిపల్ మల్లికార్జున, అధ్యాపకులు పాల్గొన్నారు.

## రమణ మహర్షి సూక్తులు మానవాళికి ఆదర్శప్రాయం



**ధర్మవరంరూరల్ మేజర్ న్యూస్ :** శ్రీ భగవాన్ రమణ మహర్షి ప్రపంచానికి ప్రతి భక్తునికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయని రమణ మహర్షి ఆశ్రమ వ్యవస్థాపకులు చిప్పల వెంకప్ప పేర్కొన్నారు. భగవాన్ రమణ మహర్షి 144వ పురస్కరించుకొని పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ వద్ద గల సైతం వ్యవసాయ క్షేత్రంలో గల ఆశ్రమంలో భారీ ఎత్తున హోమాలు పూజలు నిర్వహించారు. 12గంటల నుంచి సాయంత్రం వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు చిప్పల వేంకప్ప మాట్లాడుతూ రమణ మహర్షి మానవాళికి అందించిన సూక్తులు ప్రపంచవ్యాప్తంగా భక్తుల మదిలో నిలిచిపోయాయన్నారు.

# అధికారంలోకిరాగానే పారిశుద్ధ్య కార్మికులకు న్యాయం చేస్తాం

**-మాజీ ఎమ్మెల్యేగోనుగుంట్ల**



**ధర్మవరం మేజర్ న్యూస్:** వైసీపీ ప్రభుత్వం ఉద్యోగులను వేధిస్తోందని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం మునిసిపల్ పారిశుద్యకార్మికులు చేపడుతున్న సమ్మె గురువారం మూడవ రోజుకుచేరింది. ఈ క్రమంలో సమ్మె శిబిరం వద్దకు మాజీ ఎమ్మెల్యేగోనుగుంట్ల సూర్యనారాయణ వచ్చి మున్సిపల్ పారిశుద్య, ఇంజనీరింగ్ కార్మికులకు సం ఘీబావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారికి రూ.50వేలు ఆర్థికసాయం అం దజేశారు. అనంతరం గోనుగుంట్ల మాట్లాడుతూ....వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగులతోపాటు అన్నివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారన్నారు. రాబోవు ఎన్నికలలో చంద్ర బాబునాయుడు ముఖ్యమంత్రి అవుతారని అప్పుడు మీ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. గతంలో రూ.100 లేదా రూ.150 కరెంటు బిల్లు వచ్చేదని నేడు రూ.1000 దాకా వస్తోందన్నారు. ఈ నాలుగున్నర ఏళ్ల పాలనలో ఏడు సార్లు కరెంటు బిల్లు పెంచారన్నారు. ఇలాగైతే సామాన్యుడు ఎలా జీవిస్తాడని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుదర్శన్రెడ్డి, డిష్ రాజు , దుస్సాక్రిష్ణ, సరితాలబాషా, బోడగలగిరిధర్, నారాయణ స్వామి యాదవ్, నబీరసూల్, రాప్తాటిరాము, చిలకంసూర్య నారాయణరెడ్డి, గంధమనేని నారాయణస్వామి, ముల్లా షెకావలి పాల్గొన్నారు.

**1నుండి రామమందిర**

# చిత్ర ఆహ్వాన పత్రం, అక్షతలు వితరణ

**రాప్తాడు, మేజర్ న్యూస్ :** అయోధ్య రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అధ్వర్యంలో రాప్తాడు రెవెన్యూ మండల పరిధిలోని గ్రామాలకు శ్రీ రామచంద్రమూర్తి అక్షితలు వితరణ చేస్తూ శ్రీ రామచంద్రమూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని ఆ మహనీయుని మార్గంలోనే జీవించాలని మరియు రాజ్యపాలన గావించాలని తద్వారా రామకృపకు పాత్రులు కాగలమని అందుకే గడప గడపకు ప్రతిగుండె గుండెకు రామమందిర నిర్మాణం చేరాలని అభిలషించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జిల్లా కార్యవాహ పుట్లూరు సుదర్శన రెడ్డి, అదేవిధంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ బౌద్ధిక్ ప్రముఖ జూటూరు రమేష్ మాట్లాడుతూ దేశంలోని యువత దేశభక్తికి మరియు దైవభక్తికి కంకణబద్దులవ్వాలని ఆపేక్షించారు. ఈ కార్యక్రమంలో భక్తుల బృందం, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, మాదినేని జగన్మోహన్ నాయుడు, చైతన్య చౌదరి, సామాజిక సమరసత కార్యకర్త నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఓటు వజ్రాయుధం లాంటిది

**- మండల విద్యాశాఖ అధికారులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఓటు వజ్రాయుధం లాంటిదని, ఆ ఓటుతో మంచి నాయకున్ని ఎన్నుకుంటే అభివృద్ధి జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారులు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీ సత్య సాయి మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినీలకు ఓటు పై అవగాహన సదస్సును నిర్వహించారు. తదుపరి ఎంఈఓ లు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఓటు హక్కు సద్వినియోగం పై తమకు తెలిసిన వాళ్లకు అవగాహన కల్పించాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కూడా ఓటు హక్కును పొంది ఉండాలని తెలిపారు. తదుపరి ఈవీఎం ద్వారా విద్యార్థినిలకు ప్రదర్శనతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ డోలా పెద్దిరెడ్డి, ప్రిన్సిపాల్ మల్లికార్జున, సచివాలయ వీఆర్వోలు రాము, గంపాలు, ఎన్నికల ఆపరేటర్ రాజేష్ కుమార్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పటిష్టమైన నిఘా ఉండాలి

**- శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లాకు సంబంధించిన ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద తప్పనిసరిగా నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు సంబంధిత అధికారులను వారు ఆదేశించారు. ఈ సందర్భంగా గురువారం వారు పట్టణంలోని మార్కెట్ యార్డులో భద్రపరిచిన ఈవీఎం గోడౌను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తదుపరి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ ఈవీఎంసీలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల పట్ల కలెక్టర్కు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్ రెడ్డి, తహసిల్దార్ యుగేశ్వరీ దేవి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దార్ మయినుద్దీన్, వివిధ రాజకీయ పార్టీ నాయకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉపాధి కల్పనే వికసిత భారత్ లక్ష్యం..

**– ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు హసనా పురం చంటి**




తనకల్లు, మేజర్ న్యూస్ : పేదల సంక్షేమంతో పాటు ఉపాధి కల్పన, వ్యవసాయ ఉత్పత్తుల అభివృద్ధి, మహిళా సంక్షేమం తదితర అంశా లతో ప్రధాని నరేంద్ర మోడీ వికస భారత్ కార్యక్రమా న్ని చేపడుతున్నట్టు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు హసనా పురం చంటి పేర్కొ న్నారు. మండల కేంద్రంలోని పంచా యతీ కార్యాలయ ఆవరణలో అన్ని శాఖల అధికారులతో ప్రజలతో వికసిత భారత్ పై అవగాహన కార్యక్రమం గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పథకా లను ప్రజలందరూ సద్వినియోగం చేసు కొని భారత దేశాన్ని అన్ని రంగాలలో అగ్ర గామిగా నిలబడడం తోపాటు. భవిష్య త్తులో అగ్రదేశా లలో భారతదేశం ఒకటిగా చూడాలన్నదే భారతీ య జనతా పార్టీ లక్ష్యం అన్నారు. దేశం లోని గ్రామీణపేద ప్రజల కోసం భారతీ య జనతా పార్టీ 17 రకాల పథకాలను అమలు చేస్తుందని వీటి ద్వారా ఇప్పటికే 13 కోట్ల మందికి పైగా లబ్ధి పొందుతున్నట్టు తెలిపారు. అర్హులకు కేంద్ర ప్రభుత్వ పథకా లు అందేలా అధికా రులు చొరలు చూపి ప్రజలకు మేలు చేకూ ర్చాలన్నారు. ఈ కార్య క్రమంలో ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు హసనాపురం చంటి, జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్, జిల్లా ఉపా ధ్యక్షుడు డివెల్ ఆంజ నేయులు, జిల్లా కార్యదర్శి మేకల నాగార్జున, మండల అధ్యక్షులు రెడ్డెప్ప రెడ్డి, నాయకులు బాలాజీ, రాజన్న, బాబాఫకృద్దిన్ , సురేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే దుద్దుకుంట



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని ఎన్. ఎనుములవారిపల్లి కి చెందిన బాలచంద్ర కుమార్తె హారతి నవీన్ కుమార్ ల వివాహం ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరు లను ఆశీర్వదించారు. వారితో పాటు పలువురు వైసిపి నాయకులు వివాహ వేడుక కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతంకు సైనికుడిలా పనిచేస్తా..

**– జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మణూరు బయప్పరెడ్డి**



మడకశిర మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపా ధ్యక్షులుగా మణూరు బైయప్పరెడ్డిని గురువారం జిల్లా పార్టీ కార్యాలయం లో అధ్యక్షుడు కె. సుధాకర్ పార్టీ శ్రేణుల నడుమ ఏకగ్రీవంగా ఎంపిక చేసి నియామపత్రాన్ని అందించారు. ఈ సం దర్భంగా నూతనంగా ఎంపికైన మణూరు బైయప్పరెడ్డి మాట్లాడుతు మాజీ మంత్రి , ప్రస్తుత ఎఐసిసి సభ్యులు నీలకంఠాపురంరఘువీరారెడ్డి , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే సుధాకర్ సారథ్యంలో క్షేత్ర స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీ బలోపేతడానికి నా శక్తి వంచన లేకుండా హితో దికంగా కృషి చేస్తానని తెలిపారు . తనపై ఎంతో నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీ డిసిసి వైస్ ప్రెసిడెంట్ గా నియమించడం చాలా సంతో షంగా ఉందని తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు నింపి మరింత పటిష్ట పరచడానికి పని చేస్తా నన్నారు. తన నియామకానికి కృషి చేసిన మాజీ మంత్రి రఘువీరా రెడ్డికి , మాజీ ఎమ్మె ల్యే సుధాకర్ , కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలుపుతున్నా నన్నారు.

# ఇరుముడితో తిరుమల వెంకన్న దర్శనంకు బయలుదేరిన గుండుమల

**మడకశిర మేజర్ న్యూస్ :** భక్తి ప్రపత్తుల నడుమ ఇరుముడిని నెత్తి నెట్టుకొని తిరుమల వెంకన్న దర్శనానికి నియోజక వర్గ సమన్వయ కర్త గుండమల తిప్పేస్వామి గోవింద మాల ధారణ భక్తుల పాటు తరలి వెళ్ళారు. పట్టణంలోని కోటశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో గోవింద మాల ధరించి దాదాపు 41 రోజు బాలాజీ దీక్ష చేపట్టి గురువారం తో పూర్తి చేసుకున్నారు. ఈనేపత్యంలోనే గురువారం వేకువ జామునే కోట శ్రీ వెంకటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేయించిన అనంతరం బాలాజీ ఇరుముడిని నెత్తి నెత్తుకొని బాలాజీ దీక్షబూనిన గోవింద మాల ధార భక్తులను కలగొలుపుకొని గోవింద నామ స్మరణ చేసుకుంటూ తిరుమల లో వెలసిన శేషాచ వాసుని దర్శనం కోసం బయలుదేరి వెళ్ళారు.



# అంబేద్కర్‌కు రాజ్యాంగం రాసే అవకాశం కాంగ్రెస్ పార్టీ కల్పించింది

**– ప్రత్యేక హోదాకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది**

**– కాంగ్రెస్ పార్టీ నాయకులు కేటి శ్రీధర్**



పుట్టపర్తి మేజర్ న్యూస్: భారతదేశానికి అత్యున్నతమైన రాజ్యాంగం రచించే అవకాశం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు కల్పించిన పార్టీ కాంగ్రెస్ అని ఆ పార్టీ నాయకులు కేటి శ్రీధర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో జరిగిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశంలో కేటీ శ్రీధర్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన సమయంలో విదేశాలలో బాగా చదువుకొని, గొప్ప విజ్ఞానం కలిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి ఆయనతో రాజ్యాంగం రచించింది అన్నారు. కొంతకాలం క్రితం వచ్చిన బిజెపి నాయకులు కొందరు దేశానికి కాంగ్రెస్ పార్టీ ఏమి చేసిందని ప్రశ్నిస్తున్నారని, నేడు చంద్రయాన్ 3 ద్వారా గగనతలం లోకి వెళు న్నామని పేర్కొంటున్న ప్రస్తుత పాలకులు, చంద్రయాన్ లాంటి సాటిలైట్ లకు దివంగత ప్రధాని నెహ్రూ పునాది వేశాడు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తున్నదని, త్వరలో కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రానికి మంచి నాయకత్వం వస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్టానికి ప్రత్యేక హోదా లేదా ప్యాకేజీ ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి కి నిజమైన వారసులు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారని, రక్తం పంచుకొని పుట్టే వారు మాత్రమే వారసులు కాదన్నారు. వచ్చే ఎన్నికలలో 100% కష్టపడి పని చేద్దామని, పార్టీకి దూరమైన వారందరినీ దగ్గరకు చేర్చుకుందామన్నారు. కాంగ్రెస్ పార్టీని వెన్నుపోటు పొడిచిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని కూల్చడమే ధ్యేయంగా పనిచేద్దామని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ ఆధ్వర్యంలో సభా ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ జెండాను నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి కోట సత్యం, నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పుట్లగంగాధర్, మహబూబ్ బాషా, రవి, నజీర్ గౌస్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : పుట్టపర్తి నియోజక వర్గ ఇంచార్జ్ పల్లె రఘు నాథ్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని డబురు వారి పల్లి గ్రామపంచాయతీ బత్తిన పల్లి గ్రామంలో బాబు షూరిటీ –భవి ష్యత్తుకు గ్యారెంటీ కార్య క్రమంను టిడిపి నాయకులు నిర్వహిం చారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ మేని ఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు పోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంజనప్ప, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బడిసం రామాంజనేయులు, తెలుగుదేశం పార్టీ నాయకులు తరానాథ్, ఆనంద్, చిన్న తిరుప తయ్య, పీట్ల రంగ య్య, గేంగన్న, వెంకట్రామన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

రొద్దం, మేజర్ న్యూస్ : రొద్దం మండల మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఏపీటీఎఫ్ 257 క్యాలెండర్ ఆవిష్కరణ మహోత్సవం ఇద్దరు ఎంఈఓలు ఆంజనేయ నాయక్, జయభాస్కర్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ స్టేట్ కౌన్సిలర్ కే మల్లికార్జున, డిస్టిక్ ఆడిట్ కమిటీ మెంబర్ కె. చంద్రశేఖర్ గౌడ్ , మండల అధ్యక్షుడు ఎన్ ఆంజనేయులు, మండల కార్యదర్శి ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, రమేష్ బాబు, శ్రీనివాసులు, గోకుల్, లక్ష్మీనారాయణ తేజ, రాజశేఖర్, రమేష్, హరిలాల్ నాయక్, ఎంటిఎస్ ఉపాధ్యాయులు , మండల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# టి. సదంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం



తనకల్లు ,మేజర్ న్యూస్ : మండల పరిధిలోని టి.సదుం గ్రామంలో ప్రభుత్వం మూడు రోజులుగా నిర్వహిం చిన ఆడుదాం ఆంధ్ర క్రికెట్ పోటీల్లో భాగంగా గురువా రం సర్పంచ్ సుజాత చిన్నప రెడ్డి గెలుపొందిన సున్నం పల్లి వారి పల్లి క్రికెట్ టీంకు రూ.5116 రూపాయలు ప్రకటిం చారు. ఈ సందర్భంగా కెప్టెన్ ముని కుమార్ మాట్లాడుతూ ఫైనల్ మ్యాచ్ లో సున్నంపల్లి వారి పల్లి క్రికెట్ టీం గెలుపొందిన గాను మాకు ఎంతో సంతోషంగా ఉంద న్నారు. మా టీంకు సర్పంచ్ సుజాత, చిన్నపరెడ్డి ప్రకటించిన ప్రైజ్ మనీ రూ.5116 రూపాయలను సున్నంపల్లి వారి పల్లి ఎంపీయుపి స్కూలు కు వాటర్ ఫిల్టర్ ను తీసి ఇవ్వాలని టీం సభ్యులు తెలియజే యడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచా యతీ సెక్రటరీ ఆంజనే యులు, సర్పంచ్, సుజాత చిన్నపరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎపిఆర్ఎస్ పాఠశాలలో 'ఆడుదాం ఆంధ్ర' ప్రారంభం

పరిగి, మేజర్ న్యూస్ : పరిగి మండల పరిధిలోని కొడిగిన హళ్లి ఎపిఆర్ఎస్ పాఠశాలలో గురువారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంను తహశీల్దారు



సౌజన్య లక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా తహశీల్దారు సౌజన్య లక్ష్మి షటిల్ బ్యాట్మెంటన్ పోటీలను ప్రారంభించి, కాసేపు వారు ఆడారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో క్రీడాకారులను వెలికి తీయడం కోసమే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ముఖ్య లక్ష్యం అని, ప్రతి ఒక్కరూ క్రీడల్లో బాగా రాణించాలని ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామీణ యువ క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్య తో ప్రతిభకు పట్టం కట్టే విధంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి కొళాయినీరు

అగళి మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి ఉచితంగా కొళాయి నీరు అందించడానికి అగళి పంచాయతీకి సుమారు రూ.50 లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయని అగళి లో ని డ్వాక్రా మహిళా సంఘానికి టెండర్ వర్కులు దక్కించుకున్నట్లు ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ విజయ్ తెలిపారు. గురువారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణము నందు వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఈ విజయ్ మాట్లాడుతూ జల జీవన్ మిషన్ కింద త్వరలోనే ప్రతి ఇంటికి ఉచితంగా కొళాయి కనెక్షన్ల ద్వారా ప్రజలకు సురక్షిత మంచినీటి సరఫరా అందించడం జరుగుతుందన్నారు. ఎంపీడీవో రవి ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు మారుమూల ప్రాంతంలోని ప్రజలకు చేరాలన్న ఉద్దేశంతో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ే అనంతరం కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో మొబైల్ వ్యాన్ ద్వారా వీడియో చిత్ర ప్రదర్శనను చేశారు. అదేవిధంగా ప్రధాని మోదీ హామీలపై వెలువడిన క్యాలెండర్లను అధికారులు ఆవిష్కరించారు. స్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవి ప్రసాద్, డాక్టర్ శివానంద, ఏపీఎం సురేష్, ఏపీవో శివన్న, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ విజయ్, బిజెపి నాయకులు ఈర చిక్కప్ప, అశోక్, నాగేంద్ర, విక్టోరియా రాణి పాల్గొన్నారు.



# కదిరి వైసీపీలో భగ్గుమన్న అసమ్మతి

- ఎమ్మెల్యే సిద్దారెడ్డికే టికెట్ ఇవ్వాలి
- మంత్రి పెద్దిరెడ్డిపై వైకాపా నాయకుల ఆగ్రహం
- కౌన్సిలర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు మూకుమ్మడిగా రాజీనామాలు

**కదిరి, మేజర్‌న్యూస్ :** వైసీపీ అధిష్టానం వచ్చే ఎన్నికలలో ఎమ్మెల్యే డాక్టర్ పి.వి. సిద్దారెడ్డి టికెట్ కాకుండా మరో వ్యక్తికి కేటాయిస్తున్నట్లు ప్రకటించడంపై కదిరి నియోజకవర్గ వైసీపీ లో అసమ్మతి భగ్గుమంది. గురువారం పట్టణంలోని దత్తా పంక్షన్ హాల్ నందు మున్సిపల్ కౌన్సిలర్లు, మండలాల ఎంపీపీలు,సర్పంచ్‌లు, జడ్పీటీసీలు, ఇతర ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున అసమ్మతి గళం విన్పిస్తూ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ అనంతపురం జిల్లా ఇన్‌చార్జ్, మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కదిరి నియోజకవర్గం పెద్దిరెడ్డి జాగీరా.. అంటూ పలువురు నాయకులు ఆగ్రహం వెలిబుచ్చారు. ఎమ్మెల్యే సిద్దారెడ్డికి నామమాత్రంగా తెలపకుండా..పార్టీకి సంబంధం లేని వ్యక్తికి టికెట్ కేటాయించడంపై వైసీపీ ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ కష్ట కాలంలో నుంచి కష్టపడి ఆర్థికంగా నష్టపోయిన వారికి ఎమ్మెల్యే అండగా ఉండి, నియోజకర్గంలో పార్టీని అభివృద్ధి చేస్తే మీరు ఇచ్చే బహుమానం ఇదేనా? అంటూ మంత్రిని ప్రశ్నించారు. చిత్తూరు జిల్లా రాజకీయాలను కదిరి నియోజకవర్గంలో అమలు చేయాలంటే కుదరదని మంత్రికి హెచ్చరించారు. సర్వేల ఆధారంగా టికెట్లు కేటాయిస్తామని చెప్పడం వరకేనని, సర్వేలలో ఉన్న వారికి కాదని,వేరే వారికి టికెట్లు కేటాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికంగా నివాసం లేని వారికి టికెట్ కేటాయిం చడం, మండలాల్లో నాయకుల పేరు తెలియని వ్యక్తి టికెట్ కేటాయించడంపై తమ ఆక్రోశం వ్యక్తం చేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఎంతో మంది మైనార్టీ సోదరులు కష్టపడిన వారు ఉన్నారని, అలాంటి వారికి కాకుండా టికెట్ కేటాయించడం తగదని,..భవిష్యత్తులో దీని పర్యావసానం పార్టీ అనుభవిస్తుందని ఘాటుగా హెచ్చరించారు. ఒక వేళ మైనార్టీలకు పార్టీ అధిష్టానం టికెట్ కేటాయించాల నుకొంటే స్థానిక ఎమ్మెల్యేను సంప్రదించి ఇస్తే అంతా కలిసి కట్టుగా ఉండి గెలిపించేవాళ్లమని తెలిపారు. అసమ్మతి సమావేశంలో మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, మైనార్టీ నాయకులు సాదత్ అలీఖాన్, పట్టణాధ్యక్షుడు కొలిమి జిలాన్, వక్ఫ్‌బోర్డు చైర్మన్ నూరుల్లా, ఎంపీపీలు అమర్నాథరెడ్డి, రమణా రెడ్డి, కౌన్సిలర్లు ఫయాజ్, ఖాసీంవలీ, రంగారెడ్డి, మహమ్మద్, రాంప్రసాద్, ఇలాహి, నాయకులు ప్రణీత్‌కుమార్‌రెడ్డి, ఇంద్రప్రసాదరెడ్డి, నౌషాద్, శివారెడ్డి, ఆవుల వెంకట నారాయణరెడ్డి, నియోజ కవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, ఇతర ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





### వైసీపీ నాయకుల భారీ ర్యాలీ

పట్టణంలోని దత్తా ఫంక్షన్ హాల్ నుంచి ఎమ్మెల్యే నివాసం వరకు వైసీపీ పార్టీ నాయకులు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే సిద్దారెడ్డిని ఎత్తుకొని మా నాయకుడివి నీవేనంటూ.. నినాదాలు చేశారు. పార్టీఅధిష్టానం మరోసారి ఆలోచించి ఎమ్మెల్యే సిద్దారెడ్డికి మరోసారి ఎమ్మెల్యే టికెట్ కేటాయించా లని, లేనిపక్షంలో పార్టీకి విజయానికి కృషి చేయమని తెలిపారు.

**పార్టీ సభ్యత్వానికి, పదవులకు రాజీనామాలు :** కదిరి మండల ఎంపీపీ అమర్నాథరెడ్డి, రూరల్ కన్వీనర్ ప్రకాశ్‌తో పాటు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పార్టీ పదవులకు, సభ్యత్వాలకు రాజీనామాలు చేశారు. అలాగే 15 మంది మున్సిపల్ కౌన్సిలర్లు రాజీనామాలు చేయగా, నియోజకవర్గంలోని 4 మండలాల జడ్పీటీసీలు, ఆరు మండలాల ఎంపీపీలు, ఇతర ప్రజా ప్రతినిధులు తమ పదవులకు రాజీనామాలు చేయడానికి సిద్దమయ్యారు.

### పార్టీ కోసం పనిచేయాలంటూ కార్యకర్తలకు ఎమ్మెల్యే సిద్దారెడ్డి పిలుపు :

వైసీపీ అధిష్టానం నిర్ణయం మేరకు కార్యకర్తలు ఎవరూ ఆవేశ పడకుండా శిరసా వహించి పార్టీ గెలుపు కోసం పని చేయాలంటూ కార్యకర్తలకు ఎమ్మెల్యే సిద్దారెడ్డి పిలుపునిచ్చారు. తాను అధిష్టానం ఆదేశాల మేరకే నడుచుకొంటానని తెలిపారు. కార్యకర్తలు అంత వరకు ఓపికతో ఉండాల ని, నియోజకవర్గంలో రెండుసార్లు జెండా ఎగుర వేశామని, మూడో సారి కూడా వైఎస్ఆర్‌సీపీ జెండా ఎగురవేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. నాపై ఇంత అభిమానం చూపుతున్న పార్టీ శ్రేణులకు శిరస్సు వంచి నమస్కరించారు. అంతే అభిమానంతో జగనన్న నాయకత్వంలో పార్టీ నిర్ణయాలకు అనుగుణంగా కదిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎవరిని ఎంపిక చేసినా పార్టీ గెలుపుకోసం కలిసి పనిచేస్తామని తెలిపారు.


జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116



విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు,
విడపనకల్లు, పుట్లూరు


## 100 మీటర్ల పరుగులో జిల్లా ఎస్పీ మొదటి స్థానం

అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : జిల్లా పోలీస్ స్పోర్ట్స్ లో భాగంగా స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో జరిగిన 100 మీటర్ల పరుగులో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచారు. బుధవారం జరిగిన జిల్లా పోలీస్ పురుషుల విభాగం 100 మీటర్ల పరుగును ఎస్పీ ప్రారంభించారు. బేస్ట్ శ్రీ మెంబర్స్ ను సెలెక్ట్ చేసి వారితో పాటు జిల్లా ఎస్పీ మరియు ట్రైనీ డీఎస్పీ హేమంత్ కుమార్ లు పరుగెత్తారు. ఈ పరుగులో ఎస్పీ ప్రథమ స్థానంలో నిలిచారు. అనంతరం మహిళా విభాగంలో 4%ఇ%100 రిలేను ఎస్పీ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, తాడిపత్రి డీఎస్పీ సి.ఎం గంగయ్య, ట్రైనీ డీఎస్పీ హేమంత్ కుమార్, సి.ఐ లు శంకర్ రెడ్డి, దేవానంద్, ఆర్ ఐ లు హరికృష్ణ, రాముడు, పలువురు ఎస్సైలు, ఆర్ ఎస్ ఐ లు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్, శ్రీనివాసుల నాయుడు, శివప్రసాద్, సరోజ, పాల్గొన్నారు.





## నైపుణ్యాలను వెలికి తీసేందుకే 'ఆడుదాం ఆంధ్ర' : కలెక్టర్

పెనుకొండ, మేజర్ న్యూస్ : గ్రామీణ పట్టణ ప్రాంతాలలో క్రీడాకారులను వెలికి తీయడం వారిలో నైపుణ్యాలను మరింత పెంచడానికి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ముఖ్య లక్ష్యం అని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు తెలిపారు. గురువారం ఉదయం పెనుగొండలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఆడదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాలీబాల్ టీంలకు సంబంధించిన క్రీడాకారులతో పరిచయం చేసుకున్నారు. అలాగే టాస్ వేసి వాలీబాల్ క్రీడను ప్రారంభించారు. అనంతరం ఒక వాలీబాల్ జట్టుకు జిల్లా కలెక్టర్ మరో జట్టుకు పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ ప్రాతినిధ్యం వహించారు. ఎంతో ఉత్సాహభరితంగా క్రీడాకారులను ఉత్తేజ పరుస్తూ జిల్లా కలెక్టర్ వాలీబాల్ ఆటను కాసేపు ఆడారు. అనంతరం వాలీబాల్ క్రీడను వీక్షించారు. అంతకుముందు క్రీడాకారులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడల్లో బాగా రాణించాలని ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామీణ యువ క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యం తో ప్రతిభకు పట్టం కట్టే విధంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం క్రీడాభివృద్ధి కోసం కృషి చేస్తున్నదని తెలిపారు. 47రోజులపాటు గ్రామ సచివాలయ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడల్లో పోటీలో నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. 15 ఏళ్లు పైబడిన అన్ని వయస్సు కలిగిన వారందరూ ఈ క్రీడల్లో పాల్గొన్న వచ్చునని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం క్రీడల ద్వారా గ్రామస్థాయి నుండి ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం కోసం, క్రీడాకారులలో దాగివున్న ప్రతిభను గుర్తించి వారిని జాతీయ అంతర్జాతీయ క్రీడల్లో పోటీపడేలా తీర్చి దిద్దడం కోసం ఆడదాం ఆంధ్ర ఇది అందరి ఆటగా ప్రవేశ పెట్టి క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకే క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. క్రీడాకారులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఉదయభాస్కర్, ఎంపీడీవో శివ శంకరప్ప, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ పాల్గొన్నారు.



## రైతుల నుండి మద్దతు ధరకు కందులు కొనుగోలు..

పుట్టపర్తి మేజర్ న్యూస్: రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ద్వారా సత్యసాయి జిల్లాలో కందులు సాగుచేసిన రైతుల నుండి కనీస మద్దతు ధరకు రూ.7000 లు క్వింటాలుకు చెల్లించి రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల నుండి నేరుగా కొనుగోలు చేస్తామని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. కొనుగోలు చేసిన కందులను మరాడించి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించడమైనదని ఆయన గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సత్యసాయి జిల్లాలో సుమారుగా 27,111 హెక్టార్లలో 21,035 మంది రైతులు కంది పంటను సాగు చేసినట్లు వ్యవసాయ శాఖ ద్వారా ఈ క్రాప్ నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. రైతులు పండించిన కంది పంటను ప్రభుత్వంకు అమ్మదలచినచో సదరు రైతులు ఆయా గ్రామాలలోని రైతు భరోసా కేంద్రమును సంప్రదించి పంట అమ్మకానికి నమోదు చేసుకోవాలన్నారు. పౌర సరఫరాల సంస్థ ద్వారా రైతులకు అదనపు ప్రయోజనాలు అనగా గోనె సంచులు, కళ్ళంలో సంచులను నింపి , లోడింగ్ చేయడానికి అవసరమైన కూలీ చార్జీలు మరియు రవాణా చార్జీలను కూడా ప్రభుత్వమే భరించి రైతుల నుండి కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు పండించిన పంటను దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వంకు అమ్మి కనీస మద్దతు ధరను పొందవలసినదిగా ఆయన పేర్కొన్నారు.



# కన్నుల పండువగా రుద్రాభిషేకం

**ధర్మవరం మేజర్ న్యూస్ :** పట్టణంలోనిమాదవ నగర్ లో గల చెలిమి వద్ద వెలసిన శ్రీసీతారామాం జనేయస్వామి ఆలయంలో నాల్గవ రోజు గురు వారం ద్వాదశజ్యోతిర్లింగ ప్రతిష్ట మహెూత్సవాలను అత్యంత వైభవపేతంగా నిర్వహించారు. సీతా రామాంజనేయ స్వామి దేవాలయ ఆలయ జీర్ణోద్దరణ కమిటి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా గురువారం ఉదయం కళశపూజ, రుద్రాభిషేకం, త్రిశతినామాముల పూజ, ప్రాతందీక్షాహెూమం, నవగ్రహ లక్ష్మీనారాయణ మహాలక్ష్మీ హెూమం, లఘ పూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలను అర్చకులు మోహన స్వామిశిష్య బృం దం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు గడ్డం పార్థసారథి, పళ్లెం వేణుగోపాల్ , సోలిగాల్ల వెంకటేష్, బండారు శ్రీనివాసులు, డిఎం సుందరేషన్ ,పామయ్య గారి లక్ష్మీనాద్, కోటం హేమంత్ కుమార్, ఊడుగుండ్లు వెంకట నరసింహులు, ఎల్లారి నాగభూషణం, మామిళ్ళ రంగనాయకులు, జీవి ప్రసాద్, కోనేటి వెంకటేష్, సేపూరి మహేష్, డి ఏ రాజకుమార్, కోటం బాబు, బండ్లపల్లి వెంకట జయప్రకాష్, పొట్ట మునేష్, మామిళ్ళ తులసి ప్రసాద్, ఎన్ లక్ష్మీపతి ,పుల్లా ఆదినారాయణ, రుద్ర మాధవ, పిల్లి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



**నేడు విగ్రహాల ప్రతిష్ట..**

శుక్రవారం వేలాదిమంది భక్తాదుల సమక్షంలో విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాలు అత్యంత వైభవో పేతంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ పేర్కొంది. శ్రీ సీతారామ లక్ష్మణ పంచముఖ ఆంజనేయ స్వామి మరియు ద్వాదశ జ్యోతిర్లింగ ప్రతిష్ట మహెూత్సవం అనంతరం విగ్రహ ప్రాణప్రతిష్ట, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మద్యాహ్నం 12 గంటలనుంచి అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతందని కమిటీసభ్యులుతెలిపారు.

## 17వ రోజు నిరవధిక సమ్మె

**చెన్నెకొత్తపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఈరోజు అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్లు ముఖ్యమంత్రి గారికి పోస్ట్ కార్డు ద్వారా సమస్యను పరిష్కరించాలని తెలియచేయడం జరిగింది. ఉత్తరంలో ఈ క్రింది విషయాల గురించి రాయడం జరిగింది. ముఖ్య మంత్రిగారికి, ఈ కింది మా న్యాయమయిన కోరికలను పరిష్క రించాలని కోరుతున్నాము. అంగన్వాడీ ఉద్యోగుల కు కనీస వేత నం 26,000/-రూపాయలు ఇవ్వాలి. గతంలో మీరిచ్చిన హామీ ప్రకారం తెలంగాణ కంటే అదనంగా 1000/- రూపాయలు వేతనం పెంచాలి. సుప్రీమ్ కోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర?లోని అంగన్వాడీ ఉద్యోగులు అందరికీ గ్రాట్యూటీ అమలు చేయాలి..మినీ సెంటర్లు ను మెయిన్ సెంటర్లుగా మార్చాలి. ఈ నిరవధిక సమ్మెకు చెన్నేకొత్తపల్లి మండల పరిధిలోనే అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ పాల్గొనడం జరిగింది.




## అయ్యప్పలకు అన్నదానం చేసిన అన్వర్ బాష

**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో ఉన్నటువంటి హరిహరపుత్ర దేవాలయంలో గురువారం అన్వర్ భాష అని అయ్యప్ప భక్తుడు మాల ధరించిన దాదాపు 200మంది స్వాములకు అన్నదానం చేశారు. అనంతరం అన్వర్ భాష మాట్లాడుతూ భగవంతుడు ఒక్కడే హిందూ ముస్లిం క్రైస్తవులు ఒక్కడే ఎందుకంటే కొలిచిన వారికి కొంగు బంగారం పిలబడుతున్న శ్రీ మణికంఠ స్వామి మాత్రం ఎవరు ఏ రూపంలో తలచిన వెంటనే అభయమిచ్చే హరిహర పుత్రుడు అయ్యప్ప మేము గత కొన్ని సంవత్సరాల నుండి అయ్యప్ప స్వామి అంటే చాలా భక్తితో ఉంటాము అందుకోసమే మాల ధరించిన అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశామని స్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాల ధరించిన అయ్యప్ప స్వామి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



**అంగన్వాడి, మున్సిపల్**

# కార్మికుల సమ్మెకు గోనుగుంట్ల సంఘీభావం





**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని ఎమ్మార్వో కార్యాలయ ముందు బాగాన గత 17 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు, అదేవిధంగా పురపాలక సంఘ కార్యాలయం ముందు గత మూడు రోజులుగా సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులకు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర బిజెపి నాయకుడు గోనుగుంట్ల సూర్యనారాయణ తన మద్దతును ప్రకటించారు. తొలుత మున్సిపల్ కార్మికుల సమ్మె చేస్తున్న వారి మధ్యలో మాజీ ఎమ్మెల్యే కూర్చొని, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మె న్యాయపూరితమైనదని, ప్రస్తుత ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. తదుపరి వీరి సమ్మెకు పూర్తి మద్దతును తెలియజేస్తూ 50 వేల రూపాయల నగదును విరాళంగా అందజేశారు. తమ సమస్యల పరిష్కారం కొరకు తాను కూడా తన వంతుగా పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. తదుపరి వారు అంగన్వాడి కార్మికులు చేస్తున్న దీక్షా శిబిరానికి చేరుకొని, వారి మధ్యన కూర్చుని పూర్తి సంఘీభావాన్ని తెలిపారు. తదుపరి తనవంతుగా దీక్షలకు మద్దతు తెలుపుతూ ఒక లక్ష రూపాయల నగదును వారికి అందజేశారు. తదుపరి గోనుగుంట్ల సూర్యనారాయణ మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లు, మున్సిపల్ కార్మికులు చేస్తున్న ఈ సమ్మెలు రోజులు గడిచిన ప్రభుత్వం పట్టీ పట్టనట్లు ఉండడం సరైన పద్ధతి కాదని, ఇది హేయమైన చర్య అని వారు తెలిపారు. ఆనాడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల హామీల్లో మాట ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగు సంవత్సరాలు గడిచిన అమలు చేయలేకపోవడం దారుణమని ప్రభుత్వంపై మండిపడ్డారు. ఇప్పటికైనా చర్చలకు పిలిపించి వారి న్యాయమైన సమస్యల పరిష్కారాన్ని పూర్తి దశలో పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్మికులు, మున్సిపల్ కార్మికులు తోపాటు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి గుర్తింపునకు ఇంటింటి సర్వే




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించి, వ్యాధి నిర్మూలనకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు ఇంటింటి సర్వే చేపట్టినట్లు వైద్యాధికారి డాక్టర్ పి వి అనికేత్, హెల్త్ ఎడ్యుకేటర్ యు. వెంకటరమణ తెలిపారు. మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో కుష్టు వ్యాధిని గుర్తించేందుకు గురువారం వారు వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి ఇంటింటి సర్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ యు. వెంకటరమణ మాట్లాడుతూ 2023 డిసెంబర్ 27 నుంచి వచ్చే ఏడాది జనవరి 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించేందుకు ఇంటింటి సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇందుకు కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 21 బృందాలను ఏర్పాటు చేసి, ప్రతి బృందంలో ఒక ఆశా వర్కర్, ఒక మగ వాలంటీర్ కలిసి సర్వేలో పాల్గొంటారని తెలిపారు. సర్వే బృందాలు ఇంటింటికి తిరిగి బాధితులను గుర్తిస్తారని, వ్యాధి లక్షణాలున్న కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించి , వ్యాధి నిర్మూలనకు అవసరమైన వైద్యంతో పాటు మందులను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా కుష్టి వ్యాధి పై పాఠశాల విద్యార్థులకు, గ్రామస్తులకు హెల్త్ ఎడ్యుకేటర్ అవగాహన కల్పించారు. స్పర్శ లేని మచ్చలు, చెవులపై, వీపుపై, ఎదపై నొప్పిలేని బుడిపెలు ఉండటం, కనుబొమ్మలు, కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, కనురెప్పలు మూతపడకపోవడం, ముక్కు దిబ్బడ, ముక్కులో నుంచి రక్తం కారడం, అరచేతులు, అరికాళ్ళు స్పర్శ కోల్పోవడం, దీర్ఘకాలికంగా మానని గాయాలు ఉండటం, కాళ్లకు చెప్పులు జారిపోవడం లాంటివి కుష్టి వ్యాధి లక్షణాలుగా సూచించారు. పై లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వ్యాధి నివారణకు చర్యలు చేపడతామన్నారు. కుష్టి వ్యాధి పట్ల ఎలాంటి భయాందోళన అవసరం లేదని, అవసరమైన మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉంటాయని, వ్యాధి తీవ్రతను బట్టి ఆరు నెలల నుండి 12 నెలలలోపు క్రమం తప్పకుండా చికిత్స తీసుకుంటే వ్యాధి పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. పాఠశాల విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినీత, ఏఎన్ఎం నీలావతి, పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాయదారి మోసగాడు వస్తున్నాడు జాగ్రత్త

**- మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం ఓబులాపురం దేవరపల్లి గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఆ గ్రామాలలో ఉన్న ప్రజలు ఘనంగా పూల మాలలతో,స్వాగతం పలికారు, అనంతరం మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ కుటుంబ సభ్యులు ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల కోసం యువత కోసం రైతుల కోసం, ఏమి చేయాలో ముందే మేనిఫెస్టో రెడీ చేసి మేము ఇచ్చినా, హామీలు నెరవేర్చకపోతే, ఆ చొక్కా పట్టుకుని లేడి ఎందుకంటే మా నాయకుడు చంద్రబాబు నాయుడు ఏదైనా మాట ఇస్తే ప్రజల కోసం కష్టపడి పని చేయాలని ఎన్నోసార్లు చెప్పేవారు మేము కూడా చంద్రబాబు దారిలోనే నడుచుకుంటున్నాము కనుక ప్రతి ఒక్కరూ ఒక్కసారి ఆలోచించండి ఎందుకంటే మరలా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరొకసారి అవకాశం ఇవ్వండి అని మోసపూరిత మాటలతో, ప్రజలను మోసం చేయడానికి ఉచిత బస్సులను రైతు రుణమాఫీ అని సమయాన్నంతా వృధా చేసి ఇప్పుడు ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారు ఒక్కసారి ఆలోచించండి లేకపోతే మనము మన భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తు గాలికి వదిలేసినట్టే ఏది ఏమైనా 2024 లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే అన్ని విధాల రాష్ట్రం అభివృద్ధి చెందడం ఖాయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ధర్మతేజగౌడ్, అనిల్, గౌడ్, తలారి మస్తానప్ప, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్రిమల ప్రభాకర్ చౌదరి, గుమ్మనూరు వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్, గౌస్ పీరా, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు, ధనుంజయ, ప్రధాన కార్యదర్శులు పల్లె శ్రీనివాసులు, ఓబులాపురం వెంకటేష్, దేవరపల్లి దాసు, రాజేష్ నాయక్, వడ్డే ఆనందు, సుదర్శన్ బాబు కదిరప్ప, మైనార్టీ అధ్యక్షుడు కొట్టం మాలిక్, కాలాపురం మురళి, రామాంజనేయులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పోస్ట్ కార్డుల ద్వారా సీఎంకు అంగన్వాడీల వినతి

నల్లమాడ, మేజర్ న్యూస్ : గత 17 రోజులుగా అంగన్వాడీల సమ స్యలను పరిష్కరిం చాలని రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ రూపాలలో అంగ న్వాడి కార్యకర్తలు, ఆయాలు ఆందోళన చేస్తున్న విషయం విధి తమే. నల్లమాడ లో గురువారం ఓబుల దేవరచెరువు ప్రాజెక్టు లీడర్ రంగమ్మ ఆధ్వ ర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యా లయం వద్ద నుంచి పోస్ట్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహిం చి, తమ నిరసనను తమ సమస్యలను పరిష్క రించాలని పోస్ట్ కార్డుల ద్వారా ముఖ్యమంత్రికి తమ వినితని అంద జేసినట్లు అంగన్వాడి యూనియన్ నాయ కురాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి వర్కర్స్ మినీ వర్కర్స్ కు ఆయాలకు ప్రభు త్వ ఉద్యోగుల గుర్తిం చాలని సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 26000 చెల్లించాలని, తెలంగాణ రాష్ట్రం కన్నా అదనంగా 1000 రూపాయలు పెంచా లని జగన్ ఇచ్చిన పాదయాత్రలో హామీ లను వెంటనే నెరవే ర్చాలని డిమాండ్ చేశారు. ఈ పోస్ట్ కార్డు ద్వారా ఐదు డిమాం డ్లను ముఖ్యమంత్రికి తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ లీడర్స్ పద్మావతి, లక్ష్మీదేవి, మేరీ, సుజాత, కమలమ్మ, అరుణమ్మ రమణమ్మ కమలమ్మ, గంగాదేవి, కృష్ణమ్మ, చెన్నమ్మ, మండల వ్యాప్తంగా అంగన్వాడి టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు.



# ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కుళాయిస్వామి ఎన్నిక

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఈ కుళాయి స్వామి బుధవారం విజయవాడలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావే శంలో ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడానికై కృషి చేస్తానన్నారు, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతుగృహాల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందని తెలిపారు. డిగ్రీ పీజీ అడ్మిషన్లను ఆన్లైన్ విధానాన్ని తీసుకొని వచ్చి విద్యార్థులను ఉన్నత చదువులకు దూరం చేస్తొ ఉందన్నారు.జీవో నెంబర్ 77 తీసుకువచ్చి పీజీ చదివే విద్యార్థులకు శాపంగా మారింది అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేసి యూనివర్సిటీలో విద్యార్థులు ఎలా చేరాలనే దానిపైన శ్రద్ధ పెట్టి కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ రద్దు చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల పైన పోరాటాలు చేస్తానని తెలిపారు.గతంలో ఏఐఎస్ఎఫ్ లో కళాశాల ప్రెసిడెంట్ నుండి నగర అధ్యక్షుడు, నగర కార్యదర్శి జిల్లా అధ్యక్షులుగా పని చేసి ప్రస్తుతం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన్నారు నా ఎన్నికకు సహకరించిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితికి సిపిఐ రాష్ట్ర సమితి కి సిపిఐ జిల్లా సమితికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# నిరుద్యోగులకు కంప్యూటర్ శిక్షణ ఉద్యోగ అవకాశాలు

**– ఏఎఫ్ ఎకాలజీ సెంటర్లో శిక్షణ**

**– నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపు**

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** ఏ.ఎఫ్.ఎకాలజీ సెంటర్, అనంతపురము నందు నిరుద్యోగ యువతీ, యువకులకు కంప్యూటర్ శిక్షణ , ఉద్యోగ అవకాశములు కల్పిస్తున్నట్లు ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువతకు 60 రోజులపాటు అత్యుత్తమ నాణ్యమైన నైపుణ్య శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వారికి బేసిక్ కంప్యూటర్ స్కిల్స్, ఎం ఎస్ ఆఫీస్, బేసిక్ ట్యాలీ, లైఫ్ స్కిల్స్, వర్క్ ప్లేస్ ఎథిక్స్, బేసిక్ స్పోకెన్ ఇంగ్లీష్, కస్టమర్ రిలేషన్ షిప్ స్కిల్స్ కోర్సులలో శిక్షణ ఉంటుందని తెలిపారు. యువతి యువకులు 20 నుంచి 35 ఏళ్ల లోపు ఉండాలన్నారు. విద్యార్హతలి – ఇంటర్మీడియట్ పాస్, డిప్లొమో పాస్, డిగ్రీ పాస్ / ఫెయిల్, ఇంజనీరింగ్ పాస్ / ఫెయిల్ అయినవారు అర్హులని తెలిపారు. శిక్షణ సమయంలో వారికి మధ్యాహ్నం భోజనాన్ని సెంటర్లో అందించడం జరుగుతుందని తెలిపారు. కోర్సు ముగిసిన తర్వాత సర్టిఫికెట్ను అందించి 100% ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందన్నారు. శిక్షణ కేంద్రం:లి చిరునామా , ఏ.ఎఫ్.ఎకాలజీ సెంటర్, ఉప్పరపల్లి రోడ్డు, ఆర్.డి.టి. స్టేడియం ఎదురుగా, అనంతపురము. మరిన్ని వివరముల కొరకు ఫోన్ నంబర్లు : 77807 52418, 73969 50345 సంప్రదించాలన్నారు. జనవరి మూడవ తేదీన బ్యాచ్ ప్రారంభమవుతుందని తెలిపారు.

# ఆలయ అభివృద్ధికి బండి కిష్టప్ప విరాళం

రాయదుర్గం టౌన్ న్యూస్ : రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప ఆ సేవా సమితి తరపున ఆలయ కమిటీ సభ్యులకు గురువారం విరాళం అందించారు. స్వామివారి ఆలయ కమిటీ సభ్యుడు తిమ్మరాజు ఇతర సభ్యులు విరాళ ధాతను కలిసి అభివృద్ధి పనుల గురించి వివరించి విరాళం కోరారు. ఈ విషయం ఆయన ఆ సేవా సమితి కార్యదర్శి ఎన్. టి. సిద్ధప్ప, ఉపాధ్యక్షులు మలకన్న, కోశాధికారి నాయకుల బండి చంద్రశేఖర్, ఒక్కోసారి పైతోటరకు ఇతర సభ్యులతో ఈ విషయం చర్చించారు. అనంతరం అందుకు అంగీకరించిన వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు రూ. 5100లు విరాళం అందజేసి తనవంతు చేయూతను అందించారు. ఇదే క్రమంలో అనంతపురం జిల్లా రైతు కూలీ సంఘం అధ్యక్షులు పి.చంద్రశేఖర్ ఆ సంఘం సభ్యులు పలువురు వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులను కలుసుకొని అనేకల్లు మండల కేంద్రంలో జరుగుతున్న సమావేశం కు విరాళం కోరారు. అందుకు ఆయన వారికి రూ.1000లు విరాళం వితరణ చేశారు. విరాళం అందుకున్న వ్యక్తులు విరాళం కోరిన వెంటనే కాదనకుండా తనకు తోచనంత ఇచ్చి చేతనిచ్చారని అందుకు వారు కృతజ్ఞతలు తెలిపి అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి సభ్యులు సిద్ధలింగప్ప, తిప్పేస్వామి, అజయ్ టైలర్ రఘు, పై తోట ముత్తయ్య,రాము తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి.. సంక్షేమం... సామాజిక న్యాయమే వైసిపి విధానం..

**– నేడు అనంతలో సామాజిక సాధికార బస్సు యాత్రను జయప్రదం చేయండి**

**– పాత్రికేయుల సమావేశంలో వైసిపి బీసీ సెల్ రీజినల్ కోఆర్డినేటర్ బీసీ రమేష్ గౌడ్**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అభివృ ద్ధి.... సంక్షేమం... సామాజిక న్యాయమే... వైసీపీ విధానమని వైసిపి డిజిటల్ రీజినల్ కోఆర్డినేటర్ బిసి రమేష్ గౌడ్ అన్నారు. గురువారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శు క్రవారం అనంత నగరంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో సామాజిక సాధికార బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి ర్యాలీగా వెళ్లి పాతూరు గాంధీ విగ్రహం వద్ద బస్సు యాత్ర సభ ఉంటుందన్నారు. భారీ బైక్ ర్యాలీ నిర్వహి స్తామని, ఈ కార్యక్రమాలలో పాల్గొనేందుకు పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు హాజరవుతారన్నారు. వైసిపి ప్రభుత్వం పై సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజల్లో అచంచల మైన అభిమానం ఉందన్నారు. కొన్ని దశాబ్దాల తరబడి నాణ్యమైన విద్య, వైద్యం అందక, సరైన రాజకీయ గుర్తింపునకు నోచుకోని అనేక బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ లోని కులాలకు సీఎం జగన్మోహన్ రెడ్డి సామాజిక న్యాయం చేశారన్నారు. గతంలో కేవలం నినాదాలకే పరిమితమైన సామాజిక న్యాయాన్ని వైసిపి తన విధానం గా ఆచరించి చూపిందన్నారు. గతంలో సంక్షేమ పథకాలు అందాలంటే జన్మభూమి కమిటీ సభ్యుల వేధింపులు ఉండేవని... ఇప్పుడు ప్రజల గడపల వద్దకే అధికారులు వచ్చి సంక్షేమ



పథకాల ఫలాలను అందిస్తున్నారన్నారు. జన్మభూమి కమిటీల వేధింపులను నేటికీ ప్రజలు మరచిపోలేదని... అప్పటి ప్రభుత్వంలో కొందరు నాయకులే కాల్ మనీ పేరిట చేసిన దాష్టికం ప్రజలకు బాగా గుర్తుందన్నారు. నేడు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు మా వెనక దమ్మున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నాడని ధైర్యంగా ఉన్నారన్నారు. మరోవైపు అనంత నగరంలో ఈ నాలుగున్నర సంవత్సర కాలంలో కనివిని ఎరుగని అభివృద్ధి జరిగిందన్నారు. నేడు అనంతనగరం రూపురేఖలు మారాయి అంటే అది ఎమ్మెల్యే అనంత వెంకటరా మిరెడ్డి కృషి ఫలితమే అన్నారు. క్రమశిక్షణ చిత్తశుద్ధి కలిగిన నాయకుడిగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్య ల పరిష్కారమే పరమావధిగా భావిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అనంత నగరంలో సంభవించిన వరదలు, కోవిడ్ కాలంలో ఆయన చూపిన చొరవ నేటికీ ప్రజలు మరచిపోలేదన్నారు. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నేడు జరగనున్న సామాజిక సాధికార బస్సు యాత్రలో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని బిసి రమేష్ గౌడ్ కోరారు. గౌడ సంఘం నాయకులు ఆదినారాయణ, రామ్మోహన్ గౌడ్, రజక సంఘం లక్ష్మీనా రాయణ, కురువ సంఘం నాగరాజు, మత్స్యకార సంఘం జస్వంత్, వాల్మీకి సంఘం హేమ కిరణ్, మైనార్టీ నాయకులు తబ్రేజ్, రఫీ, నాయకులు సాయి, వెంకట్, మురళి, బాలు, బాషా, ఘన, మధు, సుమం త్, దినేష్ తోపాటు పెద్ద ఎత్తున బిసి నాయ కులు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముంపు బాధితుల పరిహార పంపిణీలో వివక్షత

**– అధికారంలోకి రాగానే పరిహారం అందిస్తాం – పరిటాల శ్రీరామ్.**

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** తరతరాలుగా జీవనోపాధి కల్పిస్తున్న సారవంత మైన భూములు, నిలువ నీడనిస్తున్న ఇళ్లను కోల్పోయిన ముందు బాధితుల ఆవేదన ఆక్రందన రాష్ట్ర ప్రభు త్వం పిడిచెవిన పెడు తోందని, పరిహార పంపిణీ లోనూ వివక్షత చూపుతున్నారని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే బాధితులందరికీ పరిహారం అందిస్తా మని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ బాధితులకు హామీ ఇచ్చారు. గురు వారం మండల పరిధి లోని భూదానం పల్లి, చిన్నకోట్ల, రాఘవపల్లి, ఎర్రగుంటపల్లి, మొగిలి చెట్ల పల్లి తదితర గ్రామాలలో బాబు షూరిటీ..భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. చిత్రా వతి బ్యాలెన్సింగ్ రిజ ర్వాయర్ నిర్మాణం కారణంగా సర్వం కోల్పోయి తాము గత ఆరు సంవత్సరాలుగా పరిహారం కోసం ఎదురుచూస్తున్నామని, ప్రభుత్వం కొన్ని గ్రామాల వారికి మాత్ర మే పరిహారం అంద జేసి తమకు పరిహారం ఇవ్వలేదని, తద్వారా తాము తీవ్ర ఇబ్బం దులకు గురి అవు తున్నామంటూ బాధి తులు పరిటాల శ్రీరామ్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధి కోసం తమ సర్వ స్వాన్ని అందజేసిన బాధిత రైతులను ప్రభుత్వం సకాలంలో అన్ని విధాల ఆదు కోవాల్సి ఉండగా పరి హార పంపిణీ పై నిర్లక్ష్యం వహించడం దారుణం అన్నారు. కొన్ని గ్రామాల వారికి మాత్రమే పరిహారం అందించడం మరికొం దరిపై వివక్షత చూప డం అన్యాయం అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఒక గ్రామానికి విద్యుత్ సరఫరా ఆగిపోవ డంతో ఘట్టం లేని స్థితిలో స్థానికులు వ్యయ ప్రయాసలు కోర్చి స్వయంగా ఏర్పాటు చేసుకోవడం ప్రభుత్వ పాలనకు నిదర్శనంగా నిలుస్తోం దన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పరిహా రవందని ప్రతి ఒక్కరికి



న్యాయం చేస్తామన్నారు. ప్రస్తుత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా గ్రామాలలో సమస్యలు తాండవిస్తున్నాయన్నారు, పంచాయతీ అభివృద్ధికి మంజూరైన నిధులను సైతం పక్కదారి పట్టించడం వలన గ్రామాలలో ఇటువంటి దుస్థితి నెలకొందన్నారు. మండల వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది అన్నారు. సమస్యలు లేని చోట గుడ్ మార్నిం గ్ కార్యక్రమం నిర్వహి స్తున్నామని తెలిపారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా ప్రజా సంక్షేమాన్ని మరిచిన ప్రభుత్వానికి రానున్న రోజులలో ప్రజలు తగు గుణపాఠం నేర్పుతారు అన్నారు. ఈ సందర్భం గా రానున్న రోజులలో ప్రజా సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ చేపట్టనున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ తిరిగి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్న కోట్ల, ఎర్రగుం టపల్లి ,మొగిలిచెట్లపల్లి గ్రామాలకు చెందిన పలువురు తెలుగు దేశం పార్టీ సభ్యత్వం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి రమేష్ బాబు, ముదిగుబ్బ పట్టణ అధ్యక్షులు మనోహర్, మండల జనరల్ సెక్రటరీ కనుమ చంద్ర, భాను ప్రకాష్, చిన్న కోట్ల కొండయ్య కాటమయ్య సురేంద్ర పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్ అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా సోమల ప్రకాష్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైల్వే ఉన్నతాధికారుల నుండి స్థానిక బిజెపి నాయకులు రాష్ట్ర కిషోర్ మోర్చా అగ్రిక ల్చర్ అండ్ రీసెర్చ్ కో కన్వీనర్ సోమల ప్రకాష్ ను స్థానిక రైల్వే స్టేషన్ అభివృద్ధి కమిటీ చైర్మన్ గా ఎంపిక చేసినట్లు ఉత్తర్వులు అందాయి.

రైల్వే స్టేషన్లలో ప్రయాణి కులకు మెరుగైన సే వలు అందించడం, స్టేషన్లో మౌలిక వస తుల కల్పన, సుందరీ కరణ, ప్రయాణికులకు రైల్వేలు అందించే సేవలు అందించేలా, సేవలు అందించడానికి ఈ కమిటీలను ఏర్పా టు చేయడం జరిగిం దని సోమల ప్రకాష్ తెలిపారు. స్థానిక రైల్వే స్టేషన్లో ప్రయాణికులకు అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి పను లు చేపట్టడానికి తమ వంతు సూచ నలు సల హాలు అందిస్తూ ఉన్నతాధి కారులకు నివేదికలు అందిస్తామన్నారు.



## 61 మంది కేజీబీవీ ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లా లో 61 మంది కేజీబీవీ టీచింగ్ ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు ఏపీసీ జె. వర ప్రసాద్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే ఏడాది మార్చి లో ఇంటర్, పదో తరగతి పరీక్షలు జరుగుతున్నాయని, ఇలాంటి సమయంలో జిల్లాలోని కేజీబీవీలలో పనిచేస్తున్న సిఆర్టి, పీజీటీ లు సమ్మెలోకి వెళ్తున్నారని, పరీక్షల సమయంలో ఉద్యోగులు సమ్మెలోకి వెళ్లడం వలన విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగుతుందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎస్పిడి ఆదేశాల మేరకు 61 మంది ఉద్యోగులు సమ్మెలోకి వెళ్లినట్లు గుర్తించి వారందరికీ షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. నోటీసులు అందుకున్న ఉద్యోగులు గడువులోపు వివరణ ఇవ్వాలని, లేనిపక్షంలో తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అధిష్టానం ఎమ్మెల్యే, ఎంపీ, సీట్లు కేటాయించిన వారికే మద్దతు

**– జడ్పీటిసి పాలే జయరాం నాయక్**



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండల జడ్పీటిసి వైసీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలే జయరాం నాయక్ మాట్లాడుతూ అధిష్టానం ఎవరికి ఎమ్మెల్యే సీటు ఇచ్చిన వారికే మా మద్దతునిస్తామని తెలిపారు. మా నాయకుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పెనుగొండ నియోజకవర్గానికి ఎవరైనా సరే వారికి టికెట్ కేటాయిస్తే అధిష్టానం ఆదేశానుసారం అందరం కష్టపడి పనిచేసి ఎమ్మెల్యేగా గెలిపించుకొని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బహుమతిగా ఇస్తామని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి హయాంలోని బడుగు బలహీన వర్గాలకు, బీసీ, ఎస్టీ, మైనారిటీలకు సముచిత స్థానం కల్పించారని వైసిపి నాయకులు కార్యకర్తలు వచ్చే ఎన్నికలలో 175కు 175 సీట్లు గెలిపించాలని ఆయన కోరారు. ప్రతి ఒక వైసీపీ నాయకుడు కార్యకర్త ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని మన నాయకుడు బాటలోని మనం నడవాలని ఆయన కోరారు. వచ్చే ఎన్నికలలో పెనుగొండ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించి ముఖ్యమంత్రి జగనన్నకు బహుమతిగా ఇస్తామన్నారు.

## తుమ్మల సచివాలయానికి ఒకే ఒక్కడు

**– పని భారంతా వెల్ఫేర్ అసిస్టెంట్ దే! – సిబ్బంది కొరతతో ఎక్కడ సమస్యలు అక్కడే**



అమడగూరు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవానికి ఇంటి ముంగిటికే సంక్షేమ పథకాలు అందించాలని ఉద్దేశంతో ప్రతి పంచాయతీకి సచివాల వ్యవస్థను తీసుకొచ్చింది. ప్రతి సచివాలయంలోనూ 14 మందిని సిబ్బంది నియమించింది. అయితే మండలంలోని తుమ్మల సచివాల యంలో 14 మందికి గాను ముగ్గురో, నలు గురు తప్ప సిబ్బంది లేరు. ఉన్న సిబ్బంది తమ శాఖల కే పరిమి తమవుతున్నారు. అయితే ప్రభుత్వం అంది స్తున్న ప్రతి సంక్షేమ పథకానికి దరఖాస్తులు చేసుకో వాలంటే ప్రధానంగా పంచాయతీ కార్యదర్శి తో పాటు,డిజిటల్ అసిస్టెంట్,వెల్ఫేర్ అసిస్టెంట్లు కీలకపాత్ర వహిస్తారు. ఇక్కడ పంచాయతి కార్య దర్శి, డిజిటల్ అసిస్టెం ట్, పోస్టులు ఖాళీగా ఉండటంతో పని భారం అంతా వెల్ఫేర్ అసిస్టెంట్ సుదర్శన్ ఒకే ఒక్కడే గా మారారు. అయితే తుమ్మల, కొట్టు వారి పల్లి రెండు పంచా యతీలకు ఒకే సచివా లయం ఉండడంతో అటు సిబ్బంది కొరత, ఇటు రెండు పంచా యతీల భారం అధిక మైంది. రెండు పంచా యతీలకు కలిపి వెల్ఫేర్ అసిస్టెంట్ సుదర్శన్ ఒక్కరే విధులు నిర్వహిం చాలసిన పరిస్థితి నెలకొంది. దాదాపు గత రెండేళ్ల నుంచి తుమ్మల, కొట్టువా రిపల్లి గ్రామ పంచా యతీలకు సంబం ధించిన ప్రజా సమస్య లు, దరఖాస్తులను స్వీకరించడానికి ఇక్కడ వెల్ఫేర్ అసిస్టెంట్ దిక్కుని ఆయా గ్రామ పంచాయతీ ప్రజలు వాపోతున్నారు. రెండు పంచాయతీల ప్రజల కష్టాలను గుర్తించి జిల్లా ఉన్నతాధి కారులు తుమ్మల, కొట్టువారిపల్లి గ్రామ పంచాయతీలైన గ్రామ సచివాలయానికి తగినంత సిబ్బందిని నియమించాలని ఆయా గ్రామ పంచా యతీ ప్రజలు కోరుతున్నారు.

## కేజీబీవీ టీచింగ్ ఉద్యోగులకు షోకాజ్ నోటీస్ ఇవ్వడం అప్రజాస్వామికం

**– ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. నరసింహులు**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలో కేజీబీవీలలో పనిచేస్తున్న 61 మంది టీచింగ్ ఉద్యోగులకు షోకాజ్ నోటీసు ఇవ్వడం ప్రజాస్వామికమని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి నర్సింహులు పేర్కొన్నారు. గురువారం నగరంలోని ఉపాధ్యాయ భవన్లో గంటలకు ఏపీ టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్ ,రాష్ట్ర కార్యదర్శి బి. నరసింహులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బి నర్సింహులు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో 61 మంది కేజీబీవీ టీచింగ్ ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం పట్ల ఆంధ్రప్రదేశ్ టీచర్స్ అనంతపురం జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. షో కాజ్ నోటీసును వెంటనే రద్దు చేయాలని కానీ పక్షములో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్లు, జిల్లా కౌన్సిలర్లు జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు,10 మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.



# 2024లో సంక్షేమ ఫలాల పంపిణీ పండుగలా జరగాలి : కలెక్టర్



పుట్టపర్తి మేజర్ న్యూస్:కొత్త సంవత్సరంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలను లబ్ధిదారులకు పండుగ వాతావరణంలో పంపిణీ చేసేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. గురువారం సత్యసాయి జిల్లాలోని ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవో లు, తహసిల్దార్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లతో కలెక్టర్ అరుణ్ బాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 2024 జనవరి నెలలో అమలు చేయనున్న నాలుగు ప్రధాన కార్యక్రమాల నిర్వహణ తీసుకోవలసిన చర్యలపై సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి ఆదేశానుసారం వచ్చే ఏడాది జనవరి నెలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న కార్యక్రమాలకు సంబంధించి వాటి నిర్వహణపై ప్రజల్లో అవగాహన పెంచేలా ప్రచారం చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి పంపిణీ కార్యక్రమం, గ్రామ సచివాలయాల నుండి జిల్లా స్థాయి వరకు పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు.వైఎస్సార్ పెన్షన్ కానుక, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా పథకాలకు సంబంధించి ఒక షెడ్యూల్ రూపొందించుకొని ముందుకు వెళ్లాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ పథకాలకు ఆయా నియోజకవర్గాల లోని ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకొని షెడ్యూల్ ప్రకారం వెళ్లాలన్నారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని ఒక ఉత్సవం లాగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జనవరి ఒకటో తేదీ నుంచి 8వ తేదీ వరకు వైఎస్సార్ పెన్షన్ కానుక కింద కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జనవరి 23వ తేదీన వైఎస్సార్ ఆసరా కార్యక్రమం, ఫిబ్రవరి 5వ తేదీన వైఎస్సార్ చేయూత పథకం ప్రారంభించడం జరుగుతుందని, చేయూత కింద 5 నుంచి 14వ తేదీ వరకు కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ పథకాలకు సంబంధించి గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి వారిని భాగస్వాములు చేయాలన్నారు. కార్యక్రమాన్ని సంబంధిత అధికారులందరూ సీరియస్ గా తీసుకొని ముందస్తు ఏర్పాట్లు చేసుకుని విజయవంతం చేయాలన్నారు. ప్రజల్లోకి విస్తృత ప్రచారం, లబ్ధిదారులకు ప్రయోజనం అందించే క్రమంలో పథకం ప్రయోజనం తో పాటు ముఖ్యమంత్రి లేఖ, వీడియో సందేశం , తదుపరి లబ్దిదారుల అభిప్రాయం తెలుసుకునే కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి వెళుతున్నట్లు తెలిపారు.ఫిబ్రవరి 16 న వాలంటీర్ లకు సన్మాన కార్యక్రమం నిర్వహించి సేవా మిత్రా, సేవా రత్న, సేవా వజ్రా పురస్కారాలతో వారి సేవలకు గుర్తింపు ఇవ్వడం జరుగుతుంది అని పేర్కొన్నారు. ఒకటవ అంశంగా.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు అవ్వా తాతలు, వితంతువులతో పాటు.. చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, పాదరక్షలు కుట్టేవారు, ఒంటరి మహిళలు, హెచ్ఐవీ బాధితులకు వచ్చే ఏడాది జనవరి 1వ తేదీ నుంచి పెంచిన కొత్త వైఎస్సార్ పెన్షన్ కానుక ను అందజేయనున్నారన్నారు. పెంచిన కొత్త పెన్షన్ లబ్దిని రూ.2,750 నుంచి రూ.3,000కు పెంచుతూ.. ఈ డిసెంబర్ మాసం నుంచే అమలు చేస్తోందన్నారు.రెండవ అంశంగా జనవరి 19న రాష్ట్రంలో ఈ ఐదేళ్ల పాలనలో చేపట్టిన సామాజిక న్యాయానికి నిలువెత్తు నిదర్శనంగా విజయవాడలో నిర్మించిన 125 అడుగుల ఎత్తైన డా. బి.ఆర్. అంబేద్కర్ భారీ విగ్రహాన్ని జనవరి 19న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అవిష్కరించనున్నారన్నారు. అదే విగ్రహం ఫోటో ఫ్రేమ్ లను అదేరోజున అన్ని గ్రామ సచివాలయంలో.. ప్రతిష్టించి ఉత్సవాలు జరపలన్నారు.అలాగే మూడో అంశంగా జనవరి 23న చివరి దఫా వైఎస్సార్ ఆసరా సొమ్ము విడుదల కార్యక్రమంపై రెండు విడతలుగా చేపట్టే ప్రచారం, నాల్గవ అంశంగా ఫిబ్రవరి 5 నుంచి 14వ తేది వరకు వైఎస్సార్ చేయూత పథకం కింద ఆర్థిక సహాయం పంపిణీ చేసే కార్యక్రమాలు, అదేవిధంగా వాలంటీర్లచే సంక్షేమ పథకాలపై లబ్ధిదారులచే రూపొందించిన బెస్ట్ టెస్టిమొనీ వీడియోలను అప్లోడ్ చేయించడం, జనవరి ఒకటి నుంచి రెండో ఫేజ్ "జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వారానికి ఒక మండలంలో నిర్వహించాలని వైద్య అధికారులను ఆదేశించారు. వైయస్సార్ ఆరోగ్యశ్రీ జిల్లాలో 25 వేల కార్డులు వచ్చేయని వాటిని పంపిణీ కార్యక్రమం వేగవంతం చేయాలని అందుకు వైద్య సిబ్బంది, ఏఎన్ఎం లకు గ్రామ వాలంటరీ, వార్డ్ వాలంటరీ సహకారం తీసుకొని పంపిణీ కార్యక్రమం వేయగవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌డి పిడి నరసయ్య, జిల్లా వైద్యాధికారి ఎస్ వి కృష్ణారెడ్డి, డిసిహెచ్ఓ తిపేంద్ర నాయక్, డీఈఓ మీనాక్షి, డిపిఓ విజయ్ కుమార్, సిపిఓ విజయ్ కుమార్, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివ రంగ ప్రసాద్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి క్రీడాకారులు తయారు చేయడానికి ఆడుదాం ఆంధ్ర : ఎంపీడీవో



బుక్కపట్నం మేజర్ న్యూస్ : పుట్టపర్తి శాసనసభ సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు బుక్కపట్నం మేజర్ సర్పంచ్ కత్తే నాగలక్ష్మి రాజు ఆధ్వర్యంలో బుక్కపట్నం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ దగ్గర గల క్రీడా మైదానం లో ఆడదామా ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా బుక్కపట్నం మేజర్ సర్పంచ్ కత్తి నాగలక్ష్మి రాజు మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి క్రీడా స్ఫూర్తితో ప్రతిభావంతులని చక్కటి అవకాశం కల్పిస్తున్నారని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క క్రీడాకారుడు సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు ఎంపీడీవో జి శ్రీనివాసులు మాట్లాడుతూ గతంలో చాలామంది ప్రతిభావంతులు అవకాశం లేక పల్లెలకు పరిమితమయ్యారని ఆడదామా ఆంధ్ర కార్యక్రమం ద్వారా ప్రతిభావంతులు గ్రామాల నుంచి జాతీయస్థాయి వరకు ఆడే అవకాశం ఉందని ప్రతిభావంతులకి ఐపీఎల్ చెన్నై సూపర్ కింగ్స్ మార్గదర్శకం వహిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో బుక్కపట్నం పంచాయతీ సెక్రటరీ ప్రసాద్ బుచ్చయ్య గారి పల్లి సర్పంచ్ రవి విఆర్వోలు లక్ష్మీనారాయణ రెడ్డి రామాంజనేయులు పిడి నాగరాజు పిఈటిలు స్వర్ణ ఉషారాణి సచివాలయ సిబ్బంది ఆశా వర్కర్లు మంజుల గంగరత్నమ్మ అంశిరా బేగం మెహతాబ్ వాలంటీర్లు మరియు క్రీడాకారులు జి రవిచంద్ర గోగుల సాయికుమార్ మిద్ది నాగేష్ అంజి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించుకుంటే ఆందోళన ఉధృతం

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని మున్సిపల్ వర్కర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, సిఐటియు పట్టణ కార్యదర్శి గంగాధర్ హెచ్చరించారు. గురువారం మున్సిపల్ కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మె మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్మికులు మోకాళ్లపై నిల్చుని నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సమ్మె పట్ల ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గం అన్నారు. పారిశుధ్య కార్మికులు ఉదయం నుంచి సాయంత్రం వరకు పారిశుధ్యం పనులు చేస్తూ పట్టణాన్ని సుందరంగా పెడుతున్నారన్నారు. వారి కష్టం గమనించి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో ముఖ్యమంత్రి జగన్ తన పాదయాత్రలో అనేక హామీలు ఇచ్చారన్నారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ అమలుపరచాలని, గ్రా డ్యూటీ ఇవ్వాలని, అవసరమైన పనిముట్లు అందజేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నీ వర్తింపచేయాలని పదవి విరమణ అయిన తరువాత తగిన సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని వారు కోరారు. ఈ ఆందోళనకు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, ధర్మవరం మున్సిపాలిటీ యూనియన్ ఉపాధ్యక్షులు వెంకటేష్, ప్రసాద్ ఈ ఆందోళనకు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మున్సిపాలిటీ యూనియన్ నాయకులు గోవిందు, రామయ్య, పెద్దన్న, నరసింహులు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



# చంద్రన్న రాకతో పసుపుమయమైన గుడుపల్లి

# కుప్పం



## గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే...



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని నల్లచెరువు-1 గ్రామ సచివాలయం నూత న భవనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ పి వి సిద్దా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ ముఖ్యమం త్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల సమస్యలను గుర్తించి వాటన్నిటిని అధికా రంలోకి వచ్చిన తర్వా త గ్రామ వార్డు సచి వాలయ వ్యవస్థల ద్వారా పరిష్కరిం చారన్నారు. ప్రభుత్వ పాలనను ప్రజల చెంత కు చేర్చి వాలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలను అందజేస్తున్నారన్నారు. వివక్ష అన్న పదానికి తావు లేకుండా అర్హత ప్రామాణికంగా ప్రభు త్వ పాలనను అంద జేస్తున్నారన్నారు. ఇచ్చిన మాటకు కట్టు బడి ఎన్ని అడ్డంకులు ఉన్నా కూడా చెప్పిన సమయానికి చెప్పిన ట్లుగా డిబిటి ద్వారా లబ్ధిదారుల ఖాతాలో రెండు లక్షల కోట్ల రూపాయలకుపైగా జమ చేయడం జరిగిం దన్నారు. ఇంత పెద్ద ఎత్తున గతంలో ఎన్న డూ కూడా సంక్షేమ కార్యక్రమాలు చేపట్ట లేదని తెలిపారు. ఇటువంటి నాయకుడు మళ్ళీ మళ్ళీ అధికారం చేపట్టాలని జగనన్నకు మీ అందరి సహకారం కావాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రమణా రెడ్డి, ఎంపిడిఓ శకుంతల, సర్పంచ్ పంచ రత్నమ్మ, కార్యదర్శి వసుంధర, కన్వీనర్ హైదర్ వలి, వైస్ ఎంపీపీ నారాయ ణస్వామి, యువ నాయకులు సానే హరినాథ్ రెడ్డి, టెంపుల్ చైర్మన్ భాస్కర్ రెడ్డి. , వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాచర్లలో మొక్కజొన్న, కందిపంట కోత ప్రయోగాలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండలంలోని షేక్షాన్పల్లి రైతు భరోసా కేంద్రం పరిధి లోని రాచర్ల గ్రామంలో రైతులు సాగుచేసిన మొక్క జొన్న, కంది పంట కోత ప్రయోగాలను జిల్లా గణాంక అధికారి మనోహర్, ఏ ఎస్ ఓ హైమావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం గణాంక అధికారులు వ్యవసాయ సిబ్బందితో కలిసి మొక్కజొన్న, కంది పంట దిగుబడులను లెక్కించారు. గ్రామానికి చెందిన సుగాలి వెంకటమ్మ పొలంలో 5×5 వైశాల్యంలో ఉన్న మొక్కజొన్న పంట తొలగించి దిగుబడి లెక్కించగా 23.150 కేజీల దిగుబడి వచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా పుట్టా లక్ష్మీదేవి, సుగాలి కేశమ్మ పొలంలో సాగుచేసిన కంది పంట దిగుబడులు లెక్కించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్బి కే సిబ్బంది చిక్కన్న, గ్రామ రైతులు సుంకే నాయక్, రామచంద్రనాయక్, రామకృష్ణ నాయక్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ..

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల వైకాపా సీని యర్ నాయకులు ఎను గొండ దశరథ రామయ్య నాయుడు తల్లి అనారోగ్యం తో బాధపడతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి వారి స్వగృ హానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బట్టి హైదర్ వలి, సింగల్ విండో ప్రెసిడెంట్ జయ చంద్రా రెడ్డి, నాసు నరసింహులు, మాధవ్ రెడ్డి, ఎంపీటీసీ రామంజి, శేకర్ రెడ్డి, మైనార్టీ నాయకులు రఫీ తదితులున్నారు.

## విద్యార్థి ఆత్మహత్య



నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని ఓ రువాయ పంచాయితీ గడ్డమీద పల్లికి చెందిన దినేష్( 19) ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య కు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పోస్టు మార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లింగన్న తెలిపారు.

## కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేద్దాం : డిసిసి అధ్యక్షుడు



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి నాయకులు కార్యకర్తలు కష్టపడి పని చేయాలని డిసిసి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే సుధాకర్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సాధి మహల్ లో 139 వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలు పంచుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి 139 సంవత్సరాల ఘన చరిత్ర ఉందన్నారు. బ్రిటిష్ వారు 200 సంవత్సరాలు మన దేశాన్ని పాలించి పీల్చి పిప్పి చేసి అప్పగించిన దేశాన్ని కాంగ్రెస్ అతిరథ మహారథులు దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. ఆనాడు వారు నిర్మించిన నీటి ప్రాజెక్టులు, విద్యుత్ తయారీ కేంద్రాలు, బ్యాంకు జాతీయకరణ తో పాటు నెహ్రూ, ఇందిరమ్మ, రాజీవ్ గాంధీ ప్రధాను లుగా ఉంటూ దేశాభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. సుదీర్ఘ చరిత్ర కలిగిన కాంగ్రెస్ ఎన్నో ఆటుపోట్లకు గురైందన్నారు. అయినప్పటికీ ఎన్నో ఏళ్లుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నెలకొల్పారన్నారు. నియోజకవర్గం ఇంచార్జ్ బాలాజీ మనోహర్, మాజీ డిసిసి అధ్యక్షుడు కోటా సత్యం మాట్లాడుతూ, ప్రస్తుతం దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కు అనుకూల పవనాలు వీస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ లో కూడా త్వరలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరుగుతుందన్నారు. కష్టకాలంలో కూడా కార్యకర్తలు పార్టీకి అండగా నిలవడం హర్షిం చదగ్గ విషయం అన్నారు. మనమందరం కష్టపడి పని చేస్తే మంచి రోజులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి, రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడటమే చేయమని ప్రస్తావించారన్నారు. ఆయన కల నెరవేరే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఇటీవలనే కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు స్థాపించడం శుభ పరిణామం అన్నారు. అనంతరం జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయి కమిటీలలో ఎంపికైన నాయకులకు సుధాకర్ తో పాటు కోటా సత్యం, బాలాజీ మనోహర్ నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.టి శ్రీధర్, రాష్ట్ర మహిళా కార్యదర్శి అనితమ్మ, నాయకులు శ్యామ్ వాజ్, పుట్టపర్తి పట్టణ అధ్యక్షుడు పుల్ల గంగాద్రి, అశ్వర్థ నారాయణ, ఆదిమూర్తి, పఠాన్ గౌస్ బాషా, కొండకమర్ల బాబు, లక్ష్మీనారాయణ రెడ్డి, మహబూబ్ బాషా, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల వినూత్న నిరసన

### – ఉరవకొండలో ప్రభుత్వ శవయాత్ర



ఉరవకొండ, మేజర్ న్యూస్ : తమ సమస్యలు పరిష్కరించడంతోపాటు, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సిఐటియు ఏపీ అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల పరిష్కారంలో ప్రభుత్వ తీరును నిరసిస్తూ అంగన్వాడీలు చేపట్టిన సమ్మె గురువారంతో 17వ రోజుకు చేరింది. అంగన్వాడీల పట్ల ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ ఆధ్వర్యంలో అంగన్వాడీలు ప్రభుత్వ శివయాత్రను నిర్వహించారు. సమ్మె శిబిరం నుంచి ప్రధాన రహదారి వెంబడి వైయస్సార్ సర్కిల్ వరకు శివయాత్ర కొనసాగింది. అక్కడ పాడెను దించి దహనం చేసే క్రమంలో సమాచారం తెలిసిన ఉరవకొండ పోలీసులు అక్కడికి చేరుకొని శభాయాత్రను అడ్డుకున్నారు. సమ్మెలోకి దిగి రెండు వారాలు గడిచిన అంగన్వాడీల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని వారు వాపోయారు. ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీలను నెరవేర్చి మాటను నిలబెట్టుకోవాలని అంగన్వాడీలు డిమాండ్ చేశారు. లేదంటే రానున్న ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వాన్ని ఇంటికి స్వాగనంపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ ప్రతినిధులు శ్వేత నాగు, ధనలక్ష్మి, జ్యోతి, తులసి బాయ్, ఝాన్సీ, చాముండేశ్వరి, నాగమణి, సిపిఎం నాయకులు మధుసూదన్, జ్ఞానమూర్తి, సీనప్ప తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా పాలనలో అభివృద్ధి పనులకు మహర్దశ

**– పట్టణంలో రూ.40లక్షల నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీ పనులకు చర్యలు**

**– భూమి పూజలు నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి**

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వ పాలనలో సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులకు మహర్దశ కల్పిస్తున్నట్లు ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని ఉరవకొండ గుంతకల్ ప్రధాన రహదారి నుంచి గ్యాస్ గోడౌన్ ముందు లత్తవరం రోడ్డును కలుపుతూ కొత్తగా నిర్మించే సిమెంటు రోడ్డు, డ్రైనేజీ పనులను మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి స్థానిక సర్పంచ్ మీనుగ లలిత , ఎంపీపీ వెలిగొండ నరసింహులు, జడ్పిటిసి పార్వతమ్మ, ఉప సర్పంచ్ వన్నప్ప తో కలిసి పూజలు నిర్వహించారు. పంచాయితీ నిధులు రూ 14 లక్షలు, పంచాయితీ ఎఫ్ ఎఫ్ సి నిధులు రూ 8 లక్షలతో రెండు వరసల సిమెంటు రోడ్డు, రూ 10 లక్షల మండల ఎస్ఎఫ్ సి నిధులతో మురుగు కాలువ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ఇబ్బందులు ఉన్న ప్రతి కాలనీలో రూ లక్షల్లో నిధులు వెచ్చించి సిమెంటు రహదారులు, మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. భవిష్యత్తులో ప్రజల తాగునీటి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పట్టణంలోని పలు వార్డులో బోర్వెల్ సిస్టం ట్యాంక్ లను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం కొత్తగా గ్యాస్ గోడౌన్ వద్ద సిసి రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులు చేపట్టడతో ఇటు వైపు రాకపోకలు సాగించే ప్రజల ఇబ్బందులు తొలగిపోతున్నట్లు తెలిపారు. గతంలో వర్షం వచ్చిన ప్రతిసారి నీరు నిలిచిపోవడంతో రహదారి గుంతల మయంగా మారి వాహనదారులతోపాటు రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడేవారని పేర్కొన్నారు. ఇక్కడ ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణాలకు రూ లక్షల్లో నిధులు మంజూరు చేయడం గొప్ప విషయం అన్నారు. ఇక్కడి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన పంచాయితీ పాలకవర్గం, మండల ప్రజా పరిషత్ పాలకవర్గానికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజల బాగు కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, రాష్ట్రంలో అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్న వైకాపా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజలు అండగా నిలవాలని మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి కాలనీవాసులను కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మరోసారి ప్రజలు ఆశీర్వదించాలని మాజీ ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ కురుబ లక్ష్మీదేవి, పంచాయతీ గౌరవ సభ్యులు వనజాక్షి, కురుబ మాధవి, వేల్పుల వాసు, శర్మాస్, అంగదాల అంజి, మాజీ జెడ్పిటిసి తిప్పయ్య, పచ్చి రవి, వేమన్న, చిన్న బీమా, ఆటో శీను, శంకర్, చెంగల మహేష్, ఎంపీటీసీ ఈడిగ ప్రసాద్, వెంకటేశు లు, జోగి బీమా, పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్, పంచాయతీరాజ్ జేఈ మధుసూదన్ రావ్ తదితరులు పాల్గొన్నారు.



నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్ రెడ్డి